శాంతియుతంగా ఎన్నికల నిర్వహణకు సిద్ధం కావాలి

పోలీస్ అధికారులను ఆదేశించిన జిల్లా ఎస్పి

విశాలాంధ్ర -చిత్తూరు: త్వరలో రానున్న ఎన్నికలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరగడానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రిశాంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం చిత్తూరులోని పోలీస్ కార్యాలయంలో డిఎస్పీలు సీఐలతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల దృష్ట్యా ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాలికలను సిద్దం చేసుకోవాలని, ఇందుకు ఇప్పటి నుండే సిద్దంగా ఉండాలని ఎన్నికలు సజావుగా సాగేందుకు గల విషయాల గురించి అధికారులకు దిశానిర్దేశం చేసారు.రాబోవు ఎన్నికలకు అందరు సిద్దంగా ఉండాలని, రాబోవు ఎన్నికలను శాంతియుతంగా జరిపించేలా ప్రణాలికలను సిద్దం చేసుకోవాలని వివరించారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్రామం సందర్శించాలని ప్రతి రోజు ఒక గ్రామంలో పల్లె నిద్ర కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఇప్పటి నుండే వాహన తనికిలు ముమ్మరం చేయాలని తెలియజేసారు. జైలు నుండి విడుదలైన నేరస్థులపై నిఘా ఉంచాలని, వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. అదే విధంగా జైలు నుంచి బయటకు వచ్చిన వారిపై నిఘా ఉంచాలని అధికారులకు సూచించారు.పెండింగ్ లో ఉన్న గ్రేవ్ నాన్ గ్రేవ్ కేసులు, మర్డర్, డెకాయిటి, రాబరీ, ప్రాపర్టీ, వాహనాలు దొంగతనం, కేసులు, మిస్సింగ్, చీటింగ్, సైబర్ నేరాలు ఇతర కేసులపై సమీక్షించారు. పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసుల వివరాలు, ప్రస్తుత కేసుల స్థితిగతులు, నమోదైన కేసుల్లో నేరస్తుల అరెస్టు, కేసు దర్యాప్తు తీరుతెన్నులపై సంబంధిత పోలీస్ అధికారులతో ఆరా తీశారు. కేసుల ఫైల్స్, రికార్డ్స్ ను క్షుణ్ణంగా పరిశీలించారు. కేసుల ఛేదింపునకు పరిష్కారానికి, నేర నియంత్రణకు దోహదం చేసే పలు సూచనలు మెళకువలను అధికారులకు దిశా నిర్దేశాలు చేశారు.కేసు నమోదు అయిన తర్వాత కోర్టులో నిందితులకు జైలు శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకున్నప్పుడే బాధితులకు సరైన న్యాయం చేసినట్లు అవుతుందని పోలీస్ అధికారులకు సూచించారు. ఏదైనా దొంగతనం జరిగిన వెంటనే సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని, నేరస్థుడు వదిలిన సాక్ష్యాదారాలు, సిసి కెమెరాల ఫుటేజీలను క్రోడీకరించి ముద్దాయిలను పట్టుకొని, వారి వద్ద నుండి పూర్తిమొత్తంలో దొంగిలించిబడిన సొమ్ము రికవరీ చేయాలన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని పాటిస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో స్నేహపూర్వకంగా మెలిగి వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉండాలని, మహిళలుచిన్నారుల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలన్నారు. పోలీస్ శాఖపై నమ్మకం పెంపొందించేలా సేవలు అందించాలని సూచించారు క్రైమ్ మీటింగ్ అనంతరం ఈ సం. లో నేర చేదనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీస్ వెల్ఫేర్ లో భాగంగా చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రి వద్ద పోలీస్ ఔట్ పోస్ట్ ను త్వరిత గతిన పూర్తిచేసినందుకు గాను పోలీస్ అధికారులను సిబ్బందిని క్యాష్ రివార్డ్స్ తో అభినందించారు. ఈ క్రైమ్ మీటింగ్ నందు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎల్.సుధాకర్, ఎస్.బి. డిఎస్పీ శ్రీనివాస రెడ్డి, మూడు సబ్ డివిజన్ పోలీసు అధికారులు, జిల్లా నందు గల అందరూ డిఎస్పీ లు, సర్కిల్ ఇన్స్పెక్టర్ లు

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

సోమవారం 1, జనవరి 2024 8పేజీలు





మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయండి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 3వ తేదీ నుంచి జరిగే మున్సిపల్ కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ తిరుపతి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ పిలుపునిచ్చారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పాత జయరామరావు పార్కులో ఆదివారం ఏఐటీయూసీ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి చంద్రశేఖర్ రెడ్డి, రాధాకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలపై నవంబరు 26వ తేదీ నుంచి ప్రభుత్వంతో అనేక దఫాలు చర్చలు జరిపినా పలితం లేదన్నారు. ఇచ్చిన హామీలను జీవోలు రూపంలో ఇమ్మని పదేపదే వెంట పడినా వాయిదాలు వేయడం తప్ప జీవోలు ఇవ్వడం లేదన్నారు. గత్యంతరం లేని పరిస్థితులలో ఏఐటీయూసీ ఈ నెల 3వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా మునిసిపల్ కార్మికుల సమ్మెకు శ్రీకారం చుడుతోందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు జీవోలు ఇచ్చే వరకు సమ్మె కొనసాగుతుందని వారు ప్రకటించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కార్మికులు ఐక్యంగా సమ్మెను విజయవంతం చేయాలని వారు కోరారు. ఇక సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి వై ఎస్ మణి మాట్లాడుతూ శ్రీకాళహస్తి మున్సిపాలిటీగా ఏర్పడిన నాటి నుంచి నేటి వరకు యూనియన్ కార్మికులకు అండగా ఉందన్నారు. కార్మికులకు ఏ చిన్న సమస్య వచ్చినా తనదిగా భావించి పరిష్కారం అయ్యేంతవరకు ఏఐటీయూసీ కృషి చేస్తోందన్నారు. సమస్య పరిష్కారం దిశగా కార్మికులు ఐక్యంగా పోరాటాలకు సన్నద్ధం కావాలని ప్రభుత్వం దిగివచ్చే దాకా సమ్మె విరమణ ఉండదని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మురళి, సిపిఐ కార్యదర్శి గోపి, కార్తీక్, రజాక్, మునిసిపల్ యూనియన్ నాయకులు హరినాథ్, జాన్, వెంకటేష్, కొండమ్మ, హేమ, తిరుపాల్, మురళీకృష్ణ, రామకృష్ణ, అనిల్ పాల్గొన్నారు.

పారిశ్రామీకరణ సమగ్ర ఆర్థిక అభివృద్ధికి చిరునామాగా "శ్రీసిటీ"

9,000 కోట్ల రూపాయలు పెట్టుబడులు, 21,500 ఉద్యోగాల సృష్టి.

విశాలాంధ్ర- సత్యవేడు:పారిశ్రామీకరణ సమగ్ర ఆర్థిక అభివృద్ధికి చిరునామాగా తిరుపతి జిల్లా సత్యవేడు శ్రీసిటీ నిలిచింది.2023 లోను శ్రీసిటీ ప్రయాణం వేగవంతమైన వృద్ధి,ప్రపంచస్థాయి గుర్తింపు,స్థిరమైన అభివృద్ధిని సాధించింది.తన చురుకైన పనితీరుతో పలు సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ,నూతన ఆవిష్కరణలపై దృష్టి కేంద్రీకరించడం ద్వారా సమగ్ర అభివృద్ధిలో భారతదేశం, ప్రపంచ ఆర్థిక ప్రగతిలో శ్రీసిటీ కీలక పాత్ర పోషించింది.ఇందులో భాగంగానే దేశంలో ప్రముఖ సమీకృత వ్యాపార కేంద్రంగా కీర్తి గడించిన శ్రీసిటీ 2023 లోను అదే ఒరవడిని కొనసాగించి తన ప్రగతి ప్రస్థానాన్ని సుస్థిరం చేసుకునే దిశగా అడుగులు వేస్తుంది.ఈ నేపథ్యంలోనే గత సంవత్సరంలోనూ 9000 కోట్ల రూపాయలు కొత్త పెట్టుబడులతో 21,500 ఉద్యోగాలను సృష్టించారు.ప్రపంచవ్యాప్త పెట్టుబడులను ఆకర్షించే ఆర్థిక వృద్ధి కేంద్రంగా తన స్థానాన్ని మరింత పటిష్టం చేసుకుంది.పలు నూతన పరిశ్రమల శంకుస్థాపన,ప్రారంభోత్సవ వేడుకలు, ప్రముఖులు,ఉన్నతస్థాయి వ్యాపార ప్రతినిధుల సందర్శనలతో సహా అనేక వినూత్న కార్యక్రమాలతో ఏడాదంతా బిజీ బిజీగా గడిపింది. శ్రీసిటీ ప్రస్థానంలో 2023 మరో ముఖ్యమైన సంవత్సరంగా అభివర్ణించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, పారిశ్రామిక ప్రగతి పట్ల ఆనందం వ్యక్తం చేయడంతో పాటు ఇందులో భాగస్వామ్యులైన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.2023 లో జరిగిన ముఖ్య ఘటనలు పరిశీలిస్తే గత ఏడాది జూలై 25న మోండెలెజ్ ప్లాంట్ విస్తరణ శంకుస్థాపన కార్యక్రమంలో ఏపీ ముఖ్యమంత్రి వర్చువల్ మోడ్‌లో పాల్గొన్నారు.దీని పెట్టుబడి విలువ రూ. 1,600 కోట్లు కాగా,500 మందికి పైగా ఉపాధి అవకాశాలు, మరియు 18,000 మందికి పైగా రైతులకు ప్రయోజనం చేకూరింది. ఏప్రిల్ 25న, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ,ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి జి.కిషన్ రెడ్డి శ్రీసిటీని సందర్శించారు.ప్రపంచ స్థాయి మౌళిక సదుపాయాలు, పెట్టుబడిదారుల-స్నేహపూర్వక వాతావరణాన్ని కొనియాడారు.మే 30న పరిశ్రమలు, మౌళిక సదుపాయాలు, పెట్టుబడి వాణిజ్య శాఖా మంత్రి గుడివాడ అమర్‌నాథ్,ఆర్ఎస్బి ట్రాన్స్‌మిషన్ మరియు అడెలా ఎలక్ట్రికల్స్ సంస్థల కొత్త ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించారు.నవంబర్ 23న డైకిన్ ఇండియా తన రూ.1,000 కోట్ల నూతన ప్లాంట్‌ను ప్రారంభించింది.ఇది భారతదేశంలో సంస్థ మూడవ యూనిట్ మరియు ఆగ్నేయాసియాలో అతిపెద్దది. ప్రభుత్వ 'మేక్ ఇన్ ఇండియా', ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాలకు అనుగుణంగా ఈ పరిశ్రమను నెలకొల్పింది. దీంతోపాటు పెట్టుబడి ఉద్యోగాల సృష్టిలో గణనీయమైన వృద్ధి శ్రీసిటీ సాధించింది2023లో శ్రీసిటీ అనుసరించిన చురుకైన మార్కెటింగ్ వ్యూహాలతో పాటు ప్రతిష్టాత్మక పలు వాణిజ్య ప్రదర్శనలలో పాల్గొనడం ద్వారా గణనీయమైన దేశ విదేశీ పెట్టుబడులను ఆకర్షించింది.వైజాగ్ గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ (జిఐఎస్)-2023లో జరిగిన పెట్టుబడి ఒప్పందాలతో సహా మొత్తంగా ఏడాదిలో రూ. 9,000 కోట్ల పెట్టుబడులు, 21,500 కొత్త ఉద్యోగాలకు మార్గం సుగమమైంది.దేశంలో ఎయిర్ కండీషనర్ తయారీ కేంద్రంగా శ్రీసిటీ ఆవిర్భవించడం గత ఏడాదిలో ప్రత్యేకంగా చెప్పుకోదగ్గ పరిణామం. డైకిన్,బ్లూ స్టార్,అంబర్,ఈప్యాక్ డ్యూరబుల్,హావెల్స్ వంటి ప్రముఖ కంపెనీలు తమ పరిశ్రమలను ఏర్పాటు చేశాయి.ఈ కంపెనీలకు వివిధ ఉపపరికరాలు సరఫరా చేసే అనుబంధ కంపెనీల రాకతో ఎయిర్ కండీషనర్ ఉత్పత్తి కేంద్రంగా శ్రీసిటీ తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకుంది.ఇది భారతదేశం యొక్క తయారీ నైపుణ్యాన్ని బలోపేతం చేయడమే కాకుండా దేశానికి చల్లని గాలిని అందించే కూల్ క్యాపిటల్ గా మారింది. అలాగే గత ఏడాదిలో శ్రీసిటీని పలువురు విశిష్ట సందర్శకులు, ప్రతినిధులు సందర్శించారు.రిపబ్లిక్ ఆఫ్ కొరియా, శ్రీలంక,జపాన్,యునైటెడ్ కింగ్‌డమ్, యుఎస్ఏ,మలేషియా కాన్సుల్ జనరల్స్,ఉన్నత స్థాయి అధికారుల సందర్శనలతో భవిష్యత్తులో పెట్టుబడులకు అనువైన గమ్యస్థానంగా శ్రీసిటీకి ఉన్న ప్రాధాన్యత మరోసారి స్పష్టమైంది. భారతీయ ఉక్కు వ్యాపారవేత్త,జెఎస్డబ్ల్యు గ్రూప్ ఛైర్మన్ సజ్జన్ జిందాల్,కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డా. సతీష్ రెడ్డి,ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు తదితరులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన అనేక మంది ఉన్నత స్థాయి అధికారులు, వివిధ పరిశ్రమల సీఈవో,సిఎక్స్ఓలు శ్రీసిటీని సందర్శించారు.పర్యావరణ నిర్వహణలో శ్రీసిటీ నిబద్ధత, అమలు విధానాలు అంతర్జాతీయ ఖ్యాతి గడించింది.ఈ చర్యల్లో భాగంగా చేపట్టిన మౌళిక సదుపాయాల అభివృద్ధి, పలు వినూత్న కార్యక్రమాలకు గుర్తింపుగా 'ఇండియాస్ మోస్ట్ ఇన్నోవేటివ్ సస్టైనబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్' అనే ప్రతిష్టాత్మక బిరుదును సంపాదించింది.ఈ గుర్తింపు పర్యావరణ వృద్ధి, స్థిరమైన అభివృద్ధిలో ప్రపంచ లీడర్గా శ్రీసిటీ స్థానాన్ని సుస్థిరం చేసింది.శ్రీసిటీ లోపల కాకుండా,బయట కూడా పలు కార్యక్రమాల ద్వారా శ్రీసిటీ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు దక్కించుకుంది. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్.రవీంద్ర సన్నారెడ్డి నాయకత్వంలో, భారతదేశం-జపాన్ వ్యాపార సహకార కమిటీ, ఇతర అంతర్జాతీయ వేదికలపై స్థిరమైన అభివృద్ధి, సమతుల్య భవిష్యత్తు కోసం శ్రీసిటీ తన నిబద్ధతను చాటుకుంది. చెన్నైలో గ్రీన్ బిల్డింగ్ కాంగ్రెస్-2023 సదస్సు నిర్వహణలోనూ స్పాన్సర్ గా కీలక పాత్ర పోషించింది.వ్యాపార ప్రపంచంలో తన

2లో

పారిశ్రామీకరణ సమగ్ర ఆర్థిక అభివృద్ధికి చిరునామాగా "శ్రీసిటీ"

(మొదటి పేజీ తరువాయి) విజయాలకు గుర్తింపుగా పలు ప్రశంసలు, అవార్డులు అందుకుంది. శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డికి దక్కిన ఎకనామిక్ టైమ్స్ యొక్క 'మోస్ట్ ప్రామిసింగ్ బిజినెస్ లీడర్స్ ఆఫ్ ఆసియా' అవార్డు, ఎకనామిక్ టైమ్స్ ఎడ్జ్ యొక్క 'ఐకానిక్ బ్రాండ్ ఆఫ్ ఇండియా-2023' అవార్డు,ఎఫ్ఐఐ ఇంటెలిజెన్స్ వారి 'టాప్-పెర్ఫార్మింగ్ గ్లోబల్ ఫ్రీ జోన్ ఆఫ్ ది ఇయర్ జీఎఫ్‌జెడ్ అవార్డు, బిజినెస్ వరల్డ్ ఇండియా 'మోస్ట్ ఇన్నోవేటివ్ సస్టైనబిలిటీ ప్రాజెక్ట్ ఆఫ్ ది ఇయర్' గుర్తింపు ఇందులో ముఖ్యమైనవి.శ్రీసిటీ జపనీస్ కంపెనీస్ అసోసియేషన్, టిహెచ్ కె హంటర్ డగ్లస్,ఐఎంఓపి డైకి అల్యూమినియం,కెల్లాగ్స్,ఐఎఫ్ఎఫ్ మండలైజ్, ఇసుజి,ఎన్ఎస్ ఇన్‌స్ట్రుమెంట్స్,బెర్జెన్ పైప్ సపోర్ట్స్,ఎవర్టన్ మొదలైన పరిశ్రమలు రూ.3.6 కోట్లకు పైగా సిఎస్ఆర్ ప్రాజెక్టులు చేపట్టి,విద్య,ఆరోగ్య సంరక్షణ,సమాజ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించాయి. శ్రీసిటీ ఫౌండేషన్ ద్వారా రక్తదాన శిబిరాలు, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు నిర్వహించారు. పారిశ్రామిక కార్యక్రమాలకే పరిమితం కాకుండా ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యకలాపాలతో ఈ ప్రాంతం సరికొత్త పరిమళాలతో విరాజిల్లింది.శ్రీసిటీ ఆధ్యాత్మిక సాహిత్య వేదిక శ్రీవాణి ద్వారా నిర్వహించిన భజనలు,కళా ప్రదర్శనలు,సాహిత్య చర్చలు, దైవిక కార్యక్రమాలు శ్రీసిటీ పరిసర ప్రజల ప్రశాంత జీవనానికి బాటలు వేశాయి. డా. సాయికృష్ణ యాచేంద్ర రచించిన 'సంగీత గేయధార',అన్నమయ్యనుసంధ సంస్మరణ చిత్రించే సాహిత్య-సంగీత కార్యక్రమం,ఉగాది పురస్కారాలు,శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామి వార్షికోత్సవం,కవయిత్రి మాతృశ్రీ తరిగొండ వెంగమాంబపై సాహిత్య-సంగీత కార్యక్రమం, వైకుంఠ ఏకాదశి వేడుకలు.శ్రీవాణి నిర్వహించిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు జరిగింది. ఏది ఏమైనా 2023 శ్రీసిటీ పారిశ్రామిక ప్రయాణం వేగవంతమైన వృద్ధి సాధించిందనుటలో సందేహం లేదు.

నేడు పులిచెర్లలో మంత్రి పెద్దిరెడ్డి పర్యటన

విశాలాంధ్ర -పులిచెర్ల-కల్లూరు:- పులిచెర్ల మండలం దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సోమవారం మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విచ్చేస్తారని వైసిపి మండల పార్టీ అధ్యక్షుడు నాదముని రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నూతన ఆంగ్ల సంవత్సరాదికి వెంకన్న ఆలయం ముస్తాబు

విశాలాంధ్ర - తిరుమల : నూతన ఆంగ్ల సంవత్సరాది సందర్భంగా తిరుమల శ్రీవారి ఆలయం ముస్తాబైంది. వివిధ రకాల అరుదైన పుష్పాలతో టీటీడీ గార్డెన్ విభాగం ఆధ్వర్యంలో భక్తులను ఆకట్టుకునే విధంగా పుష్పాలంకరణలను చేపట్టారు. అలాగే టీటీడీ విద్యుత్ విభాగం ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలను శోభాయ మానంగా అలంకరించారు. నేటితో ముగియనున్న వైకుంఠ ద్వార దర్శనం తిరుమల శ్రీవారి ఆలయంలో పది రోజులపాటు డిసెంబర్ 23 నుండి కొనసాగుతున్న వైకుంఠ ద్వార దర్శనం సోమవారంతో ముగియనుంది. అర్ధరాత్రి 12 గంటలకు శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించి వైకుంఠ ద్వారాన్ని మూసి వేస్తారు. పది రోజులకు వైకుంఠ ద్వారంలో సుమారు 7 లక్షల మంది భక్తులకు దర్శన భాగ్యం కలిగినట్లు టీటీడీ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

నియోజకవర్గ ప్రజలకు

నూతన సంవత్సర శుభాకంక్షలు తెలిపిన మోహిత్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ :గత 10 సంవత్సరాలుగా మా కుటుంబాన్ని అక్కున చేర్చుకొని ఎంతగానో ఆదరిస్తున్న చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు.. గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ.. కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ.. సరికొత్త ఆలోచనలకు నాంది పలుకుతూ.. 2024 కు స్వాగతం పలుకుదామని తుడా ఛైర్మన్, చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. గడిచిన నాలుగున్నర సంవత్సరాల కాలం సీఎం జగన్ మోహన్ రెడ్డి సచివాలయం వ్యవస్థ ఏర్పాటుతో నిస్వార్ధంగా జనరంజక పాలన అందించారు.నేడు బడుగు,బలహీన వర్గాలు తలెత్తుకు తిరుగుతున్నారు. ఎటువంటి మధ్యవర్తిత్వం లేకుండా ప్రజల బ్యాంక్ ఖాతాల్లోకే నేరుగా సంక్షేమ పథకాలు జమ చేస్తున్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తన పట్ల నమ్మకంతో అక్కున చేర్చుకున్న ప్రజలకు ఎంతో బాధ్యతాయుతంగా సేవకుడిగా నిరంతరం పనిచేశారు.ప్రజలు మెచ్చే ఎమ్మెల్యే మా నాన్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని చెప్పుకునేందుకు నేను ఎంతగానో గర్వపడుతున్నాను అని చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అన్నారు.ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అంకిత భావంతో ఆయన ప్రజలకు సేవ చేసే వారసత్వాన్ని పుణికిపుచ్చుకుని 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను.. మీ ఇంటి బిడ్డగా నన్ను ఆదరించి ఆశీర్వదిస్తారని విశ్వసిస్తున్నాను.

యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పలమనేరు: ఎంఈఓ కార్యాలయంలో 2024 నూతన డైరీ క్యాలెండర్ స్టిక్కర్స్ ను ఎంఈఓ లీలారాణి, బాల సుందరంగార్లచే క్యాలెండర్ ఆవిష్కరించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఏ. కృష్ణమూర్తి మాట్లాడుతూ... ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమాన్ని విద్యార్థులకు అందే విధంగా ఉపాధ్యాయులు ముఖ్య భూమిక పోషిస్తున్నారు. జనవరి 2022 నుండి బకాయిలు పడిన పిఆర్సి జడ్పిపిఎఫ్ లోన్స్, ఫైనల్ పేమెంట్స్, ఏపీజిఎల్ఐ ఫైనల్ పేమెంట్స్, సరెండర్ లీవులు డి ఎ బకాయిలను ప్రభుత్వం నుండి వెంటనే విడుదల కోరుతూ జిల్లా కేంద్రంలో జనవరి 3వ తేదీన చేపట్టిన ధర్నాకు ప్రైమరీ మరియు హైస్కూల్ నుండి ఎక్కువ సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరడమైనది.ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు హరి గోవిందయ్య, అధ్యక్షుడు వేమ చంద్రారెడ్డి, అసోసియేట్ ప్రెసిడెంట్ మంజులా రాణి,హరికృష్ణ, భాస్కర్,నాగరాజు శేఖర్, బాలరాజు, రమేష్ బాబు, శ్రీనివాసులు, ప్రభాకర్,వెంకటముని, సర్దార్ పి టి విజయ్ కుమారి,దేవి ప్రియ, భువనేశ్వరి,శోభారాణి, మణి,శ్రీదేవి,హసీనా తాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ : డాక్టర్ మస్తాన్ యాదవ్

విశాలాంధ్ర -తిరుపతి : పట్టణ పలకరింపు ప్రారంభించి ప్రజల కష్టాలు తీర్చేందుకు..ప్రజలకు భరోసా కల్పించేందుకు ముందుకు సాగుతున్న వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ వెంకటగిరి టౌన్ 14వ వార్డు సుదర్శన్ నగర్ లో మన డాక్టర్ మస్తాన్ పట్టణ పలకరింపు కార్యక్రమం నిర్వహించి కీళ్ల నొప్పులు, కాళ్ల నిప్పులతో,నడుము నొప్పులతో బాధపడుతున్న వారిని చూసి ఉచిత మందులు ఇచ్చిన వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టర్ మస్తాన్ యాదవ్ స్థానిక టీడీపీ నాయకులతో కలిసి వార్డు మొత్తం తిరిగి ప్రజలందరి ఆప్యాయతంగా పలకరించి వారు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకొని చంద్రన్న ప్రవేశపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ మినీ మేనిఫెస్టోని గ్రామ ప్రజలందరికీ క్షుణ్ణంగా వివరించారుమీ అందరికీ వెంకటగిరిలో ఎప్పుడు అందుబాటులో ఉంటాను...మీకు ఎలాంటి ఇబ్బంది ఉన్నా నేరుగా నా కార్యాలయం దగ్గరికి రండి...సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారుమీరందరూ రానున్న ఎన్నికల్లో జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి చేసి వెంకటగిరి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ జెండాని ఎగరేయాలని తెలియజేశారు. వారితోపాటు ఈ కార్యక్రమంలో వెంకటగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు స్నేహితులు పాల్గొన్నారు.

చంద్రగిరి ప్రజలకు నూతన సంవత్సర

శుభాకాంక్షలు తెలిపిన పులివర్తి నాని



విశాలాంధ్ర - చంద్రగిరి: చంద్రగిరి నియోజకవర్గ ప్రజలకు తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి పులివర్తి నాని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ కొత్త ఆశలకు ఊపిరి పోస్తూ సరికొత్త ఆలోచనలకు నాంది పలుకుతూ 2024 కు స్వాగతం పలుకుదామని నాని నియోజకవర్గ ప్రజలకు తెలిపారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా తన వెంటే నడుస్తున్న కార్యకర్తలు మహిళలు తనకు అండగా నిలుస్తున్న ప్రజలకు తన మనస్ఫూర్తి శుభాకాంక్షలు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను నన్ను ఆదరించి ఆశీర్వదిస్తారని విశ్వసిస్తున్నట్లు కోరారు. ప్రతి ఏడాది తరహాలోనే జనవరి ఒకటి న తిరుపతి రూరల్ మండలం తనపల్లి క్రాస్ వద్ద గల రామానాయుడు కళ్యాణ మండపంలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు అల్పాహార విందు ఉంటుందని ప్రతి ఒక్క తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ కుటుంబ సభ్యులు కచ్చితంగా హాజరు కావాలని ఆయన ఓ ప్రకటనలో కోరారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : పుత్తూరు పట్టణంలోని, ఎస్ ఆర్ ఎస్ జడ్పీ హైస్కూల్, జూనియర్ కళాశాలలో 1976-1978 సం" పదవ తరగతి, ఇంటర్మీడియట్ చదివినటువంటి పూర్వ విద్యార్థులు అందరూ ఒకే వేదికపై అదే కళాశాలలో ఆదివారం హాజరయ్యారు. ఆనాటి జ్ఞాపకాలు అరేయ్ ఒరేయ్, మావ బావ నాటి పిలుపులు, ఆప్యాయతల స్థానాల్లో, మర్యాదల మార్పులు, అందరూ కలిసి వేదికపై వారి గురువులకు, ఉన్నత స్థానాలు అధిరోహించిన వారికి సన్మానాలు,పుల మాలలతో మర్యాదలు చేశారు. పలకరింపులు, షేక్ హ్యాండ్ లు కౌగిలింతలు పరామర్శలు, కాలగర్భంలో జారిపోయి కరిగిపోయిన కొందరు నేస్తాల కన్నీటి జ్ఞాపకాలు, తెలియకుండానే కరిగిపోయిన కాలం, అందరి ఆత్మీయ పలకరింపుతో ఆత్మీయ సమ్మేళనం ముగిసింది.ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

విశాఖ పీఠం ఉత్తరాధికారిని కలిసిన టిటిడి చైర్మన్

విశాలాంధ్ర - తిరుమల : విశాఖ శారదా పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానంద సరస్వతిని ఆదివారం సాయంత్రం తిరుమల లోని శ్రీ శారదా పీఠం లో టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్ కరుణాకర రెడ్డిని శ్రీ స్వాత్మా నంద సరస్వతి స్వామి శాలువాతో సత్కరించారు.

బాబు పర్యటన విజయవంతానికి కృషి చేసిన

ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు :టిడిపి

విశాలాంధ్ర - రామకుప్పం : తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుడు కుప్పం నియోజకవర్గ శాసనసభ్యులు నారా చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గమైన కుప్పం లో మూడు రోజుల పర్యటన విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలిపిన మాజీ ఎంఎల్సీ గౌనివారి శ్రీనివాసులు మరియు మండల తెదేపా అధ్యక్షుడు ఆనందరెడ్డి ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు మూడు రోజుల పర్యటన నిమిత్తం తన సొంత నియోజకవర్గం మైన కుప్పం లో అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పట్టారని తెదేపా నాయకులు కార్యకర్తలు అభిమానులు ముఖ్యంగా గ్రామీణ ప్రజలకు భరోసా కల్పిస్తూ చేసిన ప్రసంగాలకు యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అన్ని విధాలా అండగా ఉండే నాయకుడు బాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారనేందుకు నిదర్శనమని పేర్కొన్నారు కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఆంజనేయ రెడ్డి, సీతాపతి, రామకృష్ణప్ప, చలపతి, చిన్నికృష్ణ, నియాజ్, విజయ్ కుమార్ రెడ్డి, గంట్లరెడ్డి, బాలు, సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు

15వ వార్డులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - తిరుపతి : వెంకటగిరి మేల్కొలుపువెంకటగిరి మునిసిపాలిటీ పరిధిలోసుదర్శన నగర్ సచివాలయం పరిధి లోని లి పూలిశెట్టిగుంట పరిధిలోని 15వ వార్డు లో1వ రోజు గడప గడప కు మన ప్రభుత్వంరాష్ట్రంలో పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత సీఎం జగన్ దే.మన రాష్ట్రలి కమ్యూనిటీ డెవలప్మెంట్ బోర్డ్ చైర్మన్తిరుపతి జిల్లాఅధ్యక్షులువెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.సుదర్శన నగర్ సచివాలయం పరిధిలోని 15వ వార్డు లో పూలిశెట్టిగుంట పరిధి లో లిఉదయం 6:30 గంటలకుప్రతి గడప గడపకు తిరుగుతూ ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో తెలుసుకోవడం, ఏవైనా సమస్యలు ఉంటే పరిష్కరించడమే లక్ష్యంగా గడప గడప కుమన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రతి గడపకి వస్తున్నానని రామ్ కుమార్ రెడ్డి గారు పేర్కొన్నారు.సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయంటూ జనం మెచ్చుకోలు.దుష్ట చతుష్టయం ఎన్ని ఆరోపణలు చేసిన 2024లో జగనన్నకు అండగా ఉంటామని ప్రజలు భరోసా ఇచ్చారు.

జగన్ రెడ్డిని మార్చేద్దాం

-టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.దశరధాచారి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : గత నాలుగున్నర సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం యొక్క నియంతృత్వ పాలనలో నరకప్రాయమైన జీవితాలను అనుభవిస్తున్న పీడిత వర్గాలకు ప్రశాంతమైన స్వేచ్ఛా జీవితాలను అందించడానికి జగన్ రెడ్డిని మార్చేద్దామని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.దశరధాచారి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజానీకానికి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన మినీ మేనిఫెస్టో అయిన 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమంలో పేర్కొన్న పధకాలకు సంబంధించిన వివరాలు తెలుపుతూ శ్రీకాళహస్తి పురపాలక సంఘం 22 వ వార్డు పరిధిలోని యన్టీఆర్ నగర్, రిజర్వాయర్ రోడ్డు, కొండమిట్ట తదితర ప్రాంతాలలో గల ప్రజలను కలిసినట్లు తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్ళూరు బుజ్జి తెలిపారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి యొక్క ప్రజా వ్యతిరేక, నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న పోరాటాలలో ముందు వరుసలో నిలబడిన బిసి వర్గాలకు చెందిన నాయకులు, కార్యకర్తలపై వైసిపి ప్రభుత్వం సాగిస్తున్న దమనకాండకు అంతిమ ఘడియలు సమీపించాయని నెమళ్ళూరు బుజ్జి హెచ్చరించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ జి.దశరధాచారి మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన చట్టపరమైన హక్కులను అనుభవిస్తున్న బడుగు బలహీన వర్గాలకు చెందిన వారిని తీవ్రమైన రాజ్య హింసకు గురి చేస్తూ, బిసి లను అంతం చేయడమే లక్ష్యంగా పెట్టుకున్న జగన్మోహన్ రెడ్డి పాలనను అంతం చేయడానికి ప్రజలందరూ సంఘటితం కావాల్సిన సమయం ఆసన్నమైంది అని పేర్కొన్నారు. రాబోయే రోజులలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గల బిసిలు అనవసర నిర్బంధాలకు, దాడులకు గురికాకుండా ఉండటానికి నిర్దిష్టమైన రక్షణ చట్టాన్ని బిసిల కొరకు ఏర్పాటు చేస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారని తెలుగుదేశం పార్టీ, వన్నెకుల క్షత్రియ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ యం.ఉమేష్ రావు, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మునిరాజా యాదవ్, యాభై ఆరవ బూత్ కన్వీనర్ చెంబేటి బాలయ్య రజక, తెలుగుదేశం పార్టీ బిసి విభాగం శ్రీకాళహస్తి నియోజకవర్గ నాయకులు శివ, రమేష్, సుధాకర్, హరి, శివ, వెంకటేష్, మైనారిటీ విభాగం నాయకుడు షేక్ సులేమాన్, షేక్ రియాజ్, షేక్ జిలానీ, తెలుగు మహిళలు అనూషా, సులోచన, రిజ్వానా, మమత, చెంగమ్మ, గంగమ్మ, లలితమ్మ తదితరులు పాల్గొన్నారు.

జనసేన-టీడీపీ కూటమిని గెలిపించండి: వినుత కోటా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జనసేన-తెలుగుదేశం పార్టీ కూటమిని గెలిపించాలని జనసేన పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి వినుత కోటా విజ్ఞప్తి చేశారు. 'జనసేన విజయ యాత్ర- ఏపీ నీడ్స్ పవన్ కల్యాణ్' కార్యక్రమంలో భాగంగా 30వ రోజైన ఆదివారం ఆమె శ్రీకాళహస్తి మండలం తొండమాన్ పురం పంచాయతీలోని మిట్టవీధి, ఎగువవీధి గ్రామాల్లో పర్యటించారు. స్థానికులు ఆమెకు ఘన స్వాగతం పలికారు. వినుత ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వైసీపీ పాలనలో తాము పడుతున్న బాధలను ప్రజలు ఆమెకు వివరించారు. ఈ సందర్భంగా వినుత మాట్లాడుతూ... వచ్చే ఎన్నికల్లో వైసీపీని ఓడించాలని కోరారు. జనసేన- టీడీపీ ఉమ్మడి మినీ మేనిఫెస్టోను గురించి ప్రజలకు వివరించారు. రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ నాయకత్వ అవశ్యకతను తెలియచేశారు. వైసీపీ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే బియ్యపు మదు సూధన్ రెడ్డి చేస్తున్న అవినీతి, అక్రమాలు, దోపిడీ గురించి తెలియచేశారు. రానున్న ఎన్నికల్లో జనసేన- టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంను ఆశీర్వదించాలని... తద్వారా రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని వినుత కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు దండి రాఘవయ్య, ఐటీ కో-ఆర్డినేటర్ కావలి శివకుమార్, ఏర్పేడు మండల అధ్యక్షులు కిరణ్ రామిశెట్టి, నాయకులు గణేష్ ,రవి కుమార్ రెడ్డి , పేట చంద్ర శేఖర్, లక్ష్మి, రాజ్య లక్ష్మి, కవిత , శారద, పేట చిరంజీవి, గురవయ్య, మునెయ్య , సురేష్ , వినోద్ కుమార్ , నితీష్ కుమార్ , ఉదయ్ , దుర్గ జనసైనికులు దాము ,ఆది, జయ ప్రకాష్, పవన్ కుమార్ , తరుణ్, నితీష్ , వెంకటేష్, చందు, మదు, ముని చరణ్ ,వినయ్ , హేమంత్ , తులసీ, గోపి తదితరులు పాల్గొన్నారు.

శానంబట్లలో నేడు జల్లికట్టుకు పశువుల ను సిద్దం చేస్తున్న గ్రామస్తులు

విశాలాంధ్ర - చంద్రగిరి: ఓ పక్క పోలీసులు ఆంక్షలు,మా సాంప్రదాయం మాదే అంటూ జనవరి ఒకటి న సాంప్రదాయ జల్లికట్టు కు గ్రామస్తులు సిద్దం చేస్తున్నారు. చంద్రగిరి మండలం పరిధిలోని శానంబట్ల గ్రామంలో ప్రతిఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా జనవరి 1వ తేది శానంబట్ల గ్రామంలో ఆనవాయితీగా జల్లికట్టు నిర్వహించడం జరుగుతుంది. ఆడవుల్లో ఉంటున్న పశువులను రైతులు తమ పాకల్లోకి ఇప్పటికే చేరవేసి జల్లికట్టుకు సిద్ధం చేస్తున్నారు. ఈ జల్లికట్టును చూడడానికి ఇతర ప్రాంతాల నుండి ఉమ్మది చిత్తూరు జిల్లా, ఆంధ్ర సరిహద్దుత ప్రాంతం తమిళనాడు నుండి భారీ ఎత్తున యువత తరలివస్తారు. గ్రామంలో జల్లికట్టు చూడటానికి వచ్చే ప్రజలకు నీరు, మజ్జిగ, భోజనం సదుపాయాలు ను గ్రామస్తులు ఏర్పాటు చేయడం ఆనవాయితీ. ముందస్తు చర్యల్లో భాగంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా సిఐ రాజశేఖర్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

ఇడుపులపాయి నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర

విశాలాంధ్ర - సదుం : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై వున్న అభిమానంతో ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నారు. వయా సదుం మండలంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి సదుం ఎంపీపీ ఎల్లప్ప ఆధ్వర్యంలో స్థానిక వైసిపి నాయకులు దళిత సంఘాల నాయకులు వారికి ఘన స్వాగతం తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టిపోగు బసవరావు, డేవిడ్ శ్రీనాథ్, రాజేష్, విజయ్ ధర్మ తేజ మోహన్, స్థానిక నాయకులు ఎంపీపీ ఎల్లప్ప, సింగల్ విండో వైస్ చైర్మన్ పెద్దిరెడ్డి రమేష్ రెడ్డి, గొంగివారిపల్లి సర్పంచ్ నారాయణరెడ్డి, దళిత నాయకులు వెంకటస్వామి, మల్లేపల్లి శ్రీనివాసులు, రామచంద్రయ్య, శ్రీరాములు, వెంకట్ నారాయణ, నాగరాజా, చంద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లకు నూతన సంవత్సరం

శుభాకాంక్షలు తెలియజేసిన జిజె.ఎం చారిటబుల్ ఫౌండేషన్

విశాలాంధ్ర-గుడిపాల: గుడిపాల మండలంలోని ఆటో డ్రైవర్లకు జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ తరపున 2024 నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి స్వీట్లు అందించి ఆటోలకు నూతన సంవత్సరం స్టిక్కర్లు అంటించిన గుడిపాల మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు. ఈ సదర్భంగా ఆటో డ్రైవర్లు జిజెఎం చారిటబుల్ ఫౌండేషన్ చైర్మన్ గురజాల జగన్ మోహన్ గారికి ధన్యావాదాలు తెలియజేసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు చెప్పారు.

తిరుపతిలో నూతన సంవత్సర సందర్భంగా బొకేలు ఏర్పాటుచేసిన దృశ్యాలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి బొకేలతో పాటు వివిధ ప్రదేశాలను తెప్పించిన పలు జాతుల పుష్పాలతో వినూత్నమైన పుష్పగిచాలను విక్రయిస్తున్న దుకాణదారులు

In the Court of the IV Addl. District Judge: Tirupati
I.A.No.1/2022, O.S.No.64/2022
T.Muni Rama Reddy and anthers ...Plaintiff/Petitioners
Vs
P.Kishore Kumar Reddy and a anthers ...Defendant/Respondents

NOTICE TO DEFENDANT/ RESPONDENT NO 1

P.Kishore Kumar Reddy S/o P.Bathi Reddy, Flat No.62, Near Bunny Super Market, 14th Cross, Upadyayanagar, Tirupati
Please take notice in the above suit and petitioner the plaintiffs file suit for Specific Performance of Contract against you and anothers, the above matter is posted for your appearance on 24.01.2024 or through your pleader and file objections if any otherwise the matte will be decided in your absence.
Hearing date: 24.01.2024
By Order of the Court
K.Vijaya Bhaskar Reddy
Advocate, Tirupati. Cell: 9849744551

శ్రీకృష్ణదేవరాయ విగ్రహ మహోత్సవానికి తరలిరండి

విశాలాంధ్ర - చౌడేపల్లి : పుంగనూరు భీమ గాని పల్లి బైపాస్ రోడ్డులో ఏర్పాటుచేసిన శ్రీకృష్ణదేవరాయ కాంస్య విగ్రహ మహోత్సవానికి అందరు తరలి రావాలని పలువురు పిలుపునిచ్చారు ఆదివారం స్థానిక చాకలి వీధిలోని గంగమ్మ వివాహ వేదిక భవనంలో ఏర్పాటు చేసిన సభలో నాయకులు ప్రసంగిస్తూ జనవరి 7న పుంగనూరు బైపాస్ లో రాష్ట్రంలోనే ఎక్కడా లేనివిధంగా శ్రీకృష్ణదేవరాయల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్నామన్నారు ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు టిటిడి బోర్డు మాజీ సభ్యుడు పోకల అశోక్ కుమార్ రాష్ట్ర సాంస్కృతిక కళల చైర్మన్ కొండవీటి నాగభూషణం ఎంపీపీ గాజుల రామ్మూర్తి పుంగనూరు పరిశీలకుడు జింకా చలపతి బోయకొండ ధర్మకర్తల మండలి సభ్యుడు పవన్ రాయల్ మాజీ మండలాధ్యక్షుడు శ్రీరాం రెడ్డి ప్రకాష్ బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకరనారాయణ హెచ్ డి ఎస్ చైర్మన్ కళ్యాణ్ భరత్ వైకాపా యువజన నేత హరీష్ రాయల్ సర్పంచ్ శ్రీరామ్ భరత వరుణ్ శ్రీరామ్ అరుణ్ రాయల్ పూల త్యాగరాజు మండలంలోని బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక విశాలాంధ్ర

-వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నిజాన్ని నిర్భయంగా రాసే పత్రిక విశాలాంధ్ర అని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి మండలం టీఎంవీకండ్రిగలోని ఆయన స్వగృహం వద్ద ఆదివారం ఆయన విశాలాంధ్ర 2024వ సంవత్సర నూతన కాలమాన పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... విశాలాంధ్ర దినపత్రిక నిష్పక్ష పాతంగా వార్తలు రాస్తోందన్నారు. ఎన్ని సమస్యలు ఎదురైనా భయపడకుండా ఈ పత్రిక ప్రజల పక్షాన నిలుస్తోందన్నారు. ప్రజల సమస్యలే ప్రధాన అజెండాగా పని చేస్తున్న విశాలాంధ్ర భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలని వడ్లతాంగళ్ బాలాజీ ప్రసాద్ రెడ్డి ఆకాంక్షించారు. విశాలాంధ్ర సిబ్బందికి, ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో వడ్లతాంగళ్ ముఖేష్ రెడ్డి, విశాలాంధ్ర పాత్రికేయులు యల్లంపాటి కోటేశ్వరబాబు, వలిపి శ్రీరాములు, హరీష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

16వ వార్డులో ఇంటింటికి మీ బొజ్జల

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణములోని 16వ వార్డ్ ఇమామ్ వీధి నందు మాజీ కౌన్సిలర్ బషీర్, మైనారిటీ ప్రధాన కార్యదర్శి జిలాని ఆధ్వర్యంలో ఇంటింటికి మీ బొజ్జల కార్యక్రమంను ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి పాల్గొని, ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించాలని, బొజ్జల సుధీర్ రెడ్డి కి మద్దతు ఇవ్వాలని, ప్రతి ఇంటికి వెళ్లి రిషితారెడ్డి అభ్యర్థించారు. బొజ్జల సుధీర్ రెడ్డి కుటుంబ సభ్యులు ఇంటింటి ప్రచారానికి శ్రీకాళహస్తి 16వ వార్డు ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. రిషితారెడ్డికి స్వాగతం పలుకుతూ వచ్చే ఎన్నికల్లో తప్పకుండా సుధీర్‌రెడ్డికి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీకృష్ణదేవరాయలు విగ్రహ ఆవిష్కరణకు తరలిరండి

టీటీడీ మాజీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్

విశాలాంధ్ర -పులిచెర్ల- కల్లూరు:- పుంగనూరులో ఈనెల 7వ తేదీ ఆదివారం నిర్వహించే శ్రీకృష్ణదేవరాయల విగ్రహావిష్కరణకు తరలి రావాలని టీటీడీ మాజీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరులో ఆదివారం ఏర్పాటు చేసిన కాపుల సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ విగ్రహావిష్కరణ కార్యక్రమం పెద్ద ఎత్తున చేపడుతున్నామని అందరూ తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపిటిసి పోకల చంద్ర,అయ్యా వెంకటరెడ్డప్ప, దామోదర్, లక్ష్మయ్య ,గంగయ్య, కృష్ణమూర్తి, బొక్కసం విజయ్ కుమార్ శివ తదితరులు పాల్గొన్నారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి-అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: "తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి మారు పేరు. శ్రీకాళహస్తిలో శాసనసభ్యులుగా నాకు ఒక్కసారి అవకాశం ఇవ్వండి. నాన్న బొజ్జల గోపాల కృష్ణారెడ్డిలా అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తా. అభివృద్ధి చేయలేక పోయినా పారదర్శక పాలన అందించక పోయినా మళ్లీ నాకు ఓటు వేయవద్దు. ఇది నేను మనస్సాక్షిగా చెబుతున్న. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదనరెడ్డి ఓటుకు రూ.10వేలు ఇవ్వడానికి సిద్ధమవుతున్నారు. అలా ఇస్తే అందరూ తీసుకోండి. కానీ నిజాయితీగా పని చేసే నాకు ఓటు వేయండి" అని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. వైసీపీ అధినేత జగన్ తన పాదయాత్ర సందర్భంగా 51 హామీలు ఇచ్చారన్నారు. ఇందులో కేవలం ఆరు హామీలు మాత్రమే పాక్షికంగా అమలు చేశారన్నారు. అంటే జగన్ ఇచ్చిన హామీల్లో 85శాతం అమలు చేయలేదన్నారు. నవరత్నాల హామీల్లో కూడా కొన్నింటిని మాత్రమే అమలు చేశారన్నారు. జగన్ ది డమ్మీ మేనిఫెస్టోనని ఆయన విమర్శించారు. వైసీపీ నేతలు జగన్ కు గుడి కడతారు కానీ... పేదోళ్లకు మాత్రం కూడు పెట్టరన్నారు. జగన్ పాలన మొత్తం అవినీతిమయం అయిందని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ భూమి, ఇసుక దోచుకు తింటున్నారన్నారు. జగనన్న కాలనీల్లో కనీస వసతులు కల్పించక పోవడంతో లబ్ధిదారులు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని సుధీర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఊరందూరు సమీపంలో జగనన్న కాలనీ నిర్మాణం కోసం సేకరించిన భూమిలో పెద్ద అక్రమాలు జరిగాయన్నారు. అధికార పార్టీ నేతల అక్రమాల కారణంగా జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణానికి ఇసుక కూడా కరువైందన్నారు. ఈ సమస్యపై తాను కలెక్టరు, ఆర్డీవో, తహసీల్దారుకు ఫిర్యాదు చేసినా పట్టించుకోక పోవడం బాధాకరమన్నారు. ఇక జగన్ పాలనపై బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి విమర్శలు గుప్పించారు. జగన్ తన పాదయాత్రలో ప్రజలకు నెత్తిన చెయ్యి పెట్టి... అధికారంలోకి వచ్చాక శఠగోపం పెట్టారన్నారు. వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానని ఇచ్చిన హామీ పూర్తిగా విస్మరించారన్నారు. ముస్లింలకు ఇచ్చే పథకాలు మొత్తం రద్దు చేశారన్నారు. రైతు రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ప్రతి ఒక్కరికీ ఇల్లు ఇస్తామని ఇచ్చిన హామీ నెరవేర్చలేదన్నారు. టీడీపీ హయాంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను లబ్ధిదారులకు పంపిణీ చేయలేదన్నారు. ఇలా చెబుతూ పోతే ప్రతి విషయంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే శ్రీకాళహస్తిలో వైసీపీ నాయకులు అక్రమంగా ఆక్రమించుకున్న ఇళ్ల స్థలాలు, వ్యవసాయ భూమిని స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంపిణీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ ప్రాంతీయ ఆస్పత్రిలో మెరుగైన వసతులు కల్పించి పూర్వ కార్పోరేటుకు దీటుగా సేవలు అందిస్తామన్నారు. మాడ వీధుల్లో రాజకీయ పార్టీల నేతలు ఫ్లెక్సీలు లేకుండా కేవలం దేవతా మూర్తులకు ఫోటోలు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. శ్రీకాళహస్తీశ్వర ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు. కలంకారీ ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయికి తీసుకు పోతామన్నారు. కలంకారీ కళాకారులకు మెరుగైన ఉపాధి కల్పిస్తామని బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టీడీపీ నేతలు గుమ్మడి పూడి దశరథాచారి, మిన్నల రవి, రాంబాబునాయుడు, అస్మత్, పోలూరు శ్రీనివాసులురెడ్డి. దారా పాండు, ఢిల్లీ బాబు తదితరులు పాల్గొన్నారు.

గ్రామంపై రాజకీయాలు చేయడం మానుకోవాలి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : మా గ్రామంపై రాజకీయాలు చేయడం మానుకోవాలని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డికి ఊరందూరు గ్రామ ప్రజలు హితవుపలికారు. ఈ సందర్భంగా గ్రామస్తులు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొన్న శనివారం నాడు వైసీపీ నాయకులు, బియ్యపు మధుసుధన్ రెడ్డి ఊరందూరు గ్రామంలో చెరువు విషయంలో వారు ఏదో మాకు సహాయంగా చెరువు మరమ్మతులు చేసినట్టు పత్రికల ద్వారా సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేసుకున్నారని, అయితే అవన్నీ అవాస్తవమని తెలిపారు. మా గ్రామంలో ఈ నాలుగు సంవత్సరాలనుండి ఈ ప్రభుత్వం ఒక తట్ట మట్టి కూడా వేయలేదని తెలిపారు. గ్రామ రైతులు అంతా బొజ్జల హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో చెరువు మరమ్మతులు, అభివృద్ధి పనులు చేసుకుంటే వాళ్ళమని అన్నారు. మా చెరువు ప్రమాదపు అంచులో ఉంటే మా గ్రామ రైతులు వెళ్లి కలజు వద్ద గండి కొట్టి కాపాడమని, మేము జేసీబీ తీసుకెళ్లి గండి పూడిచితే ఎమ్మెల్యే వచ్చి ఫోటోలు తీసుకుని ప్రచారం చేసుకోవడం దురదృష్టమని తెలిపారు. గుడి అభివృద్ధికి దేవస్థానం డబ్బు ఖర్చు చేస్తూ ప్రభుత్వం ఏదో చేసినట్టు చెప్పుకుం టున్నారు అని మండిపడ్డారు. రైతులు నీలకంఠారెడ్డి, సుబ్బారాయుడు మొదలియార్, తిరుపాల్, దయాకర్ రెడ్డి భాస్కర్ రెడ్డి కొర్ర హరినాద్ రెడ్డి గజ పెరుమాళ్ రాంబత్తయ్య శ్రీనాథ్, ప్రజలు పాల్గొన్నారు.

తిరుమలలో ఐదు లడ్డూ కౌంటర్లకు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ షిప్

విశాలాంధ్ర- తిరుమల కల్చర్: తిరుమలలోని లడ్డూ కాంప్లెక్స్ లో గల 5 కౌంటర్లకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్పాన్సర్ షిప్ అందించింది. ఈ మేరకు ఈ కౌంటర్లలో ఆదివారం ఉదయం టీటీడీ ఈఓ ఎవి.ధర్మారెడ్డి, బ్యాంకు ఎండి శ్రీనివాస శెట్టి పూజలు చేసి ప్రారంభించారు. ఇకపై ఈ ఐదు కౌంటర్లను బ్యాంకు నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమంలో టీటీడీ ఈవో ఏవి ధర్మారెడ్డి శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈఓ లోకనాథం, పోటు పేష్కార్ శ్రీనివాసులు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

గోశాలకు ఆవు దూడ, గోసంరక్షణకై విరాళం

విశాలాంధ్ర : శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరాలయం గోశాలకు ఆవు దూడ, గోసంరక్షణకై రూ.10 వేలను విరాళంగా అందించినట్లు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు తెలిపారు. శ్రీకాళహస్తి దేవస్థానం ఆధ్వర్యంలోని గోశాలకు తమిళనాడు రాష్ట్రం, తిరువళ్లూరు జిల్లా, మేటపల్లి వాస్తవ్యులు డి. సుబ్రమ్మణ్యం, కుటుంబం కుటుంబ సభ్యులతో కలిసి ఆవు దూడ, గోసంరక్షణకై పది వేల రూపాయలు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఆధ్వర్యంలో దేవస్థానంకి విరాళంగా అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వారికి, కుటుంబ సభ్యులుకి తల్లి జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి అమ్మవార్ల చల్లని దీవెనలు ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యులు ఉండాలని తెలియజేశారు. అనంతరం వారికి ఆలయ చైర్మన్ ప్రత్యేక దర్శనం ఏర్పాట్లు చేయించి స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోశాల సిబ్బంది, నరసింహులు గోశాల అర్చకులు చందు శర్మ, పట్టణ ప్రముఖులు అంజూరు వెంకటేష్ బాబు, పీఎం చంద్ర, బాలా గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వ్యవసాయంపై అవగాహన

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : గ్రామీణ ప్రాంత రైతులు అవలంబిస్తున్న వ్యవసాయ పద్ధతులను అధ్యయనం చేసుకునేందుకు ఎస్ ఆర్ ఎమ్ కాలేజ్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ చెంగల్పట్టు డీన్ డాక్టర్ శ్రేయస్ ఆధ్వర్యంలో బీఎస్సీ ఆనర్స్ అగ్రికల్చర్, బీఎస్సీ ఆనర్స్ హార్టికల్చర్ కోర్సు చివరి సంవత్సరం విద్యార్థులకు రావే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎం.జవహర్ లాల్, కోర్సు ఉపాధ్యాయులు డాక్టర్ రాజశేఖర్, డాక్టర్ నవీన్ కుమార్ వ్యవసాయ విస్తరణ విభాగ బాధ్యులు మహమ్మద్ ఇషానుల్లా గ్రామీణ వ్యవసాయ పద్ధతులను 90రోజులలో గ్రామాలలోని 60 రోజులపాటు బసచేస్తూ అధ్యయనం చేస్తామన్నారు. విద్యార్థులు, రైతు మధ్య పరస్పర బోధన, అవగాహన జరుగుతుందన్నారు. గ్రూపు సభ్యులుగా మృత్యుంజల సోఫియా, పసుపులేటి వసుంధర, కార్తీకనాథ్, హర్షిని, హరిణి, అభినయ, దేవిఅదిరై, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసే పార్టీకే పట్టం కడతాం

విశాలాంధ్ర - కార్వేటినగరం: నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసిన వైఎస్సార్సీపీ పార్టీకీ పట్టం కట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి బాలాజీ అన్నారు. ఆదివారం కార్వేటినగరం మండల నాయకులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామిని కలసి ముందస్తు నూతన సంవత్సర శుభాకాక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రానున్న 2024 అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్సార్సీపీ పార్టీ విజయానికి నియోజకవర్గం ప్రజలు సమిష్టిగా కృషి చేసి అఖండ విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు. నియోకవర్గంలో వందల కోట్ల అభివృద్ధి చేపట్టిన ఘనత డిప్యూటీ సీఎం నారాయనస్వామికే దక్కిందన్నారు. ఆలయాలు, ఆస్పత్రులు, సీసీ రోడ్లు, గ్రామాల్లో మౌళిక వసతులతో పురాతన ఆలయాలను టీటీడీలో విలీనం చేసి పునర్జీవం పోసిన ఘనత కూడా మంత్రిదే అన్నారు. సంక్షేమ పథకాలు అందిస్తున్న వైఎస్సార్సీపీ పార్టీని గెలిపించి సంక్షేమ సారధి వైస్ జగన్మోహన్రెడ్డి ముఖ్యమంత్రి చేయడానికి కలిసికట్టుగా పని చేయాలన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ముందస్తుగా కేక్కట్చేసి మంత్రికి తినిపించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ పురంధర్ సర్పంచ్ ధనంజయవర్మ అంకయ్య, పట్టాభిరెడ్డి, శేషాద్రి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

లైఫ్ సర్టిఫికెట్లను ఆన్ లైన్ ద్వారా సమర్పించాలి

విశాలాంధ్ర -పలమనేరు: 20-24 సంవత్సరమునకు రాష్ట్రంలో ఉన్న దాదాపు నాలుగు లక్షల మంది ప్రభుత్వ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్లను జనవరి1 నుండి ఫిబ్రవరి 29 లోగా అన్ లైన్ ద్వారా సంబంధిత సబ్ ట్రెజరీ అధికారులకు సమర్పించాలని డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అకౌంట్స్ ఏపీ అమరావతి వారు ఉత్తర్వులు జారీ చేశారని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వి. గురు రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. దీనికి సంబంధించి పెన్షనర్లు తమ పిపిఓ నెలలకు సి ఎఫ్ ఎం ఎస్ నెంబర్ ఆధార్ నెంబర్కు పాన్ నెంబర్ కు బ్యాంక్ అకౌంట్ నెంబర్లకు తమ సెల్ ఫోన్ తప్పక తీసుకొని సబ్ ట్రెజరీ కార్యాలయమునకు వెళ్లాలని తెలిపారు. జీవన్ ప్రమాన్ పోస్టల్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లను పంపవచ్చునని తెలిపారు. అనారోగ్యముతో మంచానికే పరిమితమైన పెన్షనర్లు నిర్ణీత దరఖాస్తుతో ఫోటోలు అతికించి కుటుంబ సభ్యుల ద్వారాసంబంధిత సబ్ ట్రెజరీ కార్యాలయంలోఅందజేయాలని తెలిపారు. అధికారులు వీడియో కాల్ ద్వారా పెన్షనర్లనుచూసి దరఖాస్తులను ఆమోదిస్తారని తెలిపారు.

నేటి నుండి అయోధ్య రామాలయం అక్షింతల పంపిణీ

విశాలాంధ్ర - పాకాల : అయోధ్యలోని రామాలయం నుండి వచ్చిన అక్షింతలను నేటి నుంచి మండల వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నట్లు సుబ్రమణ్య స్వామి దేవస్థానం చైర్మన్ మహాసముద్రం పట్టాభిరెడ్డి తెలిపారు. ప్రతి ఇంటికి అక్షింతలు, రామ మందిర చిత్రపటం, తీర్థక్షే త్ర కరపత్రము పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈనెల 22వ తేదీన అయోధ్యలో శ్రీ బాల రాముల విగ్రహ ప్రాణప్రతిష్ట జరుగుతుందని కావున ఆ రోజున ప్రతి హిందువు ఏంటిది శుభ్రం చేసుకుని, తలస్నానం ఆచరించి పండుగలా అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు. శ్రీరామ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం టీవీలో ప్రత్యక్ష ప్రసారం అవుతుందని ఆ సమయంలో అక్షింతలను నెత్తిన చల్లుకోవాలని అదే రోజు సాయంత్రం ప్రతి ఇంట్లో 5 దీపాలు వెలిగించి శ్రీరాముని కృపకు పాత్రులు కావాలని ప్రజలకు తెలియజేశారు.

కొనసాగుతున్న ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

విశాలాంధ్ర -చిత్తూరు: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ ఎస్ ఏ ఉద్యోగులు నిరసన కార్యక్రమాలను కొనసాగిస్తూనే ఉన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం మొండు వైఖరి విడనాడి తమ న్యాయమైన సమస్యలను వస్కరించాలని డిమాండ్ చేశారు. వీరి నిరసన కార్యక్రమానికి పలు ప్రజాసంఘాలు ఉపాధ్యాయ సంఘాలు సంఘీభావం తెలిపాయి.

కోడి పందేల జోరు-పట్టించుకోని పోలీసులు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : కోడిపందేలంటే సంక్రాంతి ముందు ఎవరికి వారు, తాము పెంచుకుంటోన్న కోడిపుంజులను తీసుకుని ఓ చోట చేరి, పుంజుల సామర్థ్యాన్ని అంచనా వేసుకుని పందేలు వేసుకుని కోడిపందాలకు సిద్ధపాటు అవుతున్న గ్రామీణ పందెంగాళ్లు మండలంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని పందెం ప్రియులు దొంగ చాటున కోడి పందాలు నిర్వహిస్తున్నారు. కోడిపందేలు సమరానికి సిద్ధపాటు సన్నాహాలు జరుగుతున్నాయి.ఇప్పుడు కోడిపందేలు అంటే కేవలం పుంజుల సమరంతోనే ఆగడంలేదు. వాటిపై సాగే పందేలు కూడా భారీ మొత్తాలకు చేరుతాయి ఒక్కో కోడిపుంజు మీ లక్షల రూపాయల వరకు పందేలు కాసే పరిస్థితి రావడంతో పుంజుల ఎంపిక కీలకంగా ఖరీదైన పుంజులను సమరానికి ఏర్పాటు చేసుకోవాలి, గతంలో 2005 -2006 సంవత్సరంలో జరిగిన కోడిపందాల సమరంలో జరిగిన దాడులలో ఒక వ్యక్తి మరణించిన వివాదం తారాస్థాయికి చేరి పోలీస్ స్టేషన్ ధ్వంసమైన సంఘటన చోటచేసుకుంది. అప్పట్లో పోలీస్ స్టేషన్ అధికారిగా చిన్న గోవింద్ విధులు నిర్వర్తించాడు. కోడిపందాల సంస్కృతికి స్వస్తి చెప్పాడు, అప్పటినుంచి స్థానిక పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించే ఎస్ఐలు కోడిపందాల నియంత్రణకు మారువేశాలతో దాడులు నిర్వహించి పందెలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టే వారు, పందెం రాయుళ్లు , పేకాట రాయుళ్లు అరెస్టు చేసేవారు. అప్పటినుంచి మండల సరిహద్దులలో ఇతర జిల్లా సరిహద్దులలో కోడిపందాలు జరిగేవి, ఇప్పుడు కోడిపందేలు నిర్వహించేవారు ఒక్కో చోటుకి వందలాది కోడి పుంజులు సిద్దం చేసుకొని సమరానికి సిద్ధమవుతున్నాయి. సంక్రాంతి సందర్భంగా ఈసారి పెద్ద సంఖ్యలో కోడిపుంజుల అవసరం ఉంటుందన్న అంచనాతో, కోడిపుంజులను సిద్ధం చేసుకుంటున్నారు,పందేల నిర్వహణపై అభ్యంతరాలు ఉన్నప్పటికి కోడి పందేలకు ఉన్న ఆదరణ సంగతి అటుంచితే, నిర్వహణపై పలు అభ్యంతరాలు ఉన్నాయి. కోడి పందేల కారణంగా పెద్ద మొత్తంలో జూదాలు పై పందెలుకు ఆస్కారం ఏర్పడుతుందన్న విమర్శలున్నాయి. పట్టించుకోవలసిన పోలీసులు నిర్లక్ష్యంగా ఉండడంతో పలు విమర్శలకు తావిస్తున్నది.అంతేకాకుండా కత్తులు కట్టి కోళ్లను బరిలో దింపడం వల్ల జీవహింస జరుగుతుందన్న వాదన కూడా ఉంది. కానీ ఇప్పుడు కోడిపందాలు అంటే కేవలం పుంజుల సమరం తోనే ఆగడం లేదు వాటిపై సాగే ఆర్థిక పందేలు కూడా భారీ మొత్తం లో జూదాల దారితీస్తున్నాయి. స్వస్తి పలికిన కోడి పందేలకు ఈ సంక్రాంతి పండుగలకు విష సంస్కృతిని తీసుకురావడానికి సన్నాహాలు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం ప్రస్తుతం జరుగుతున్న కోడిపందాలపై పోలీసులు మొద్దు నిద్రలో ఉండటం వల్ల జోరుగా కోడిపందాలు జరుగుతున్నాయి, ఈ ఏడాది జరిగే కోడిపందేలను పోలీసులు ఎంతవరకు నియంత్రిస్తారో వేచి చూడాల్సిందే

నీతి, నిజాయితీకి మారు పేరు విశాలాంధ్ర

-బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: నీతి, నిజాయితీకి విశాలాంధ్ర జాతీయ దినపత్రిక మారు పేరు అని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్ కొనియాడారు. శ్రీకాళహస్తి పట్టణంలోని బీజేపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన విశాలాంధ్ర 2024వ సంవత్సర నూతన కాలమాన పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ... అక్షరాక్షరం అభ్యుదయం అనే నినాదంతో విశాలాంధ్ర దినపత్రిక పని చేస్తోందన్నారు. శ్రామిక వర్గం కోసం ఈ పత్రిక స్థాపించారన్నారు. నిష్పక్ష పాతంగా వార్తలు రాస్తున్నందున విశాలాంధ్ర అన్ని వర్గాలు అభిమానం చూరగొంటోందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే బాటలో పత్రిక పయనించాలని కోలా ఆనంద్ ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజల అభివృద్ధిలో తన వంతు పాత్ర పత్రిక పోషించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు మేళాగారం సుబ్రహ్మణ్యంరెడ్డి, సుకుమార్, భరత్ నాయుడు, ఢిల్లీ, విశాలాంధ్ర పాత్రికేయులు యల్లంపాటి కోటేశ్వరబాబు, వలిపి శ్రీరాములు, హరీష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన బాలికల కబడ్డీ జట్టు కోచింగ్ శిబిరం

విశాలాంధ్ర - చౌడేపల్లి : స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణంలోని ఇండోర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అండర్ 17 బాలికల జట్టు కోచింగ్ శిబిరం ముగిసింది రాజస్థాన్ రాజధాని జైపూర్లో జనవరి 3 నుంచి 8వ తేదీ వరకు జాతీయస్థాయిలో జరిగే కబడ్డీ పోటీల్లో మన రాష్ట్ర జట్టు తలపడుతుందని పిడి వెంకటేశ్వర్లు రాజేంద్రబాబులు తెలిపారు నాలుగు రోజులపాటు జరిగిన కోచింగ్ శిబిరము నిర్వహణకు భోజన వసతి క్రీడాకారిణులకు సమ దుస్తులకు పంపిణీ చేసిన రాష్ట్ర యువకాకునాడు అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ పిల్లారి ఏజెన్సీస్ పిల్లారి జీవన్ ప్రకాష్ జిల్లా ప్రైవేటు పిఈటిల సంఘ కార్యదర్శి లీలా కుమార్ నాగ్ సర్పంచ్ శ్రీరాం భరత్ వరుణ్ గడియాల మహేష్ బాబు లకు ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి టిడిపిలు కృతజ్ఞతలు తెలిపారు

పట్టపగలే ఆలయంలో చోరీ..?

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పట్టపగలే ఆలయంలో దుండగులు చోరీకి పాల్పడిన ఘటన ఆదివారం జరిగింది.స్థానికుల కథనం మేరకు మండలంలోని మాకమాంబాపురం గ్రామ సమీపంలో వెలసిన పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగులగొట్టి ఆలయంలోని హుండీ లో కానుకలు దోచుకుని వెళ్లారని స్థానికులు చెప్పారు. సుమారు10వేల రూపాయలు హుండీలో నగదు పోయినట్లు వివరించారు. ఇదే విషయమై వెదురుకుప్పం పోలీసులకు పిర్యాదు చేస్తున్నట్లు చెప్పారు.

పీడిత ప్రజల గొంతుక విశాలాంధ్ర

-సామాను శ్రీధర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విశాలాంధ్ర జాతీయ దినపత్రిక పీడిత ప్రజల గొంతుక అని ప్రముఖ సంఘ సేవకులు సామాను శ్రీధర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని తన స్వగృహంలో ఆదివారం ఆయన విశాలాంధ్ర 2024వ సంవత్సర నూతన కాలమాన పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సామాను శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... నిజాన్ని నిర్భయంగా రాయడంతో విశాలాంధ్ర దినపత్రికకు సాటి ఏ పత్రిక లేదన్నారు. ప్రజల సమస్యలు ప్రధాన అజెండాగా ఈ పత్రిక పని చేస్తోందన్నారు. రాజకీయ పార్టీల నేతలు ఎవరు పొరబాటు చేసిన నిర్భయంగా... నిష్పక్ష పాతంగా వార్తలు రాస్తూ విశాలాంధ్ర ప్రజల మన్ననలు పొందుతోందన్నారు. విధి నిర్వహణలో ముక్కుసూటిగా వ్యవహరించే విశాలాంధ్ర పాత్రికేయులకు ఆయన అభినందనలు తెలియచేశారు. భవిష్యత్తులో కూడా ఇదే తరహాలో పత్రిక ముందుకు పోవాలని సామాను శ్రీధర్ రెడ్డి ఆకాంక్షించారు. విశాలాంధ్రకు తనవంతు సహకారం అన్ని వేళలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర పాత్రికేయులు యల్లంపాటి కోటేశ్వరబాబు, వలిపి శ్రీరాములు, హరీష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ రాజ్ ఛాంబర్ సదస్సుకు తరలిరండి

-తడుకు సర్పంచ్ పి.వెంకటేష్ బొబ్బిలి యాదవ్ పిలుపు

విశాలాంధ్ర-పుత్తూరు టౌన్ : జనవరి 3తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకి ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో మంగళగిరిలో డిజిపి ఆఫీసు పక్కన ఉన్న సికె కన్వెన్షన్ హాల్ లో పంచాయితీ రాజ్ సదస్సు జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయడు హాజరు అవ్వుతున్నారని కావున ఈ కార్యక్రమానికి మన నగరి నియోజకవర్గం లో ఉన్న సర్పంచ్ లు, ఎంపిటిసిలు జెడ్పిటిసి లు ఎంపిపి లు, మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపిటిసి లు మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిపిలు హాజరు కావలసినదిగా కోరడమైనదని తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్ పిలుపు నిచ్చారు.

అంగన్వాడి కార్యకర్తల ధర్నా

విశాలాంధ్ర -చిత్తూరు: తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం చిత్తూరులోని గాంధీ విగ్రహం వద్ద అంగన్వాడి కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తల యూనియన్ నేతలు మాట్లాడుతూ తమ సమస్యలు సాధన కోసం ఆందోళన కొనసాగిస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్టు కూడా లేదని ఆరోపించారు. పాదయాత్ర సందర్భంగా ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో తమను వాడుకుంటూ తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం చొరవ చూపకపోవడం దారుణం అన్నారు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు ఆందోళన విరమించే ప్రసక్తి లేదని చెప్పారు. ఆందోళనలో పలువురు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉద్యోగుల నిరవధిక సమ్మె -మూతబడిన కార్యాలయం

ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర – బుచ్చినాయుడు కండ్రిగ : మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం గత 13 రోజులుగా సమ్మెలో భాగంగా మూతపడింది. విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న 11మంది సిబ్బంది సర్వ శిక్ష ఉద్యోగులు ఆదివారం నిరవధిక సమ్మెలో పాల్గొనడంతో విద్యా వనరుల కేంద్రంలో విధులు స్తంభించిపోయాయి, సమగ్ర శిక్ష ఉద్యోగులు నిరవధిక సమ్మెలో భాగంగా 13వ రోజు చేరుకుంది తిరుపతిలో పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయ ధర్నా చౌక్ వద్ద రకరకాల వినూత్న కార్యక్రమాలతో సమ్మెలో పాల్గొన్నారు.సమగ్ర శిక్ష ఉద్యోగులను డిమాండ్లు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వివిధ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగస్తులను, గత ఎన్నికల ప్రచారంలో వాగ్దానం చేశారు రెగ్యులర్ చేస్తాననే వాగ్దానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షలో అన్ని విభాగాల ఉద్యో గులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించాలి,నెలల తరబడి వేతనాలు విడుదల చేయకుండా ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తోందన్నారు. హెచ్ఆర్ పాలసీ అమలు చేయాలని, ప్రస్తుత పార్ట్‌టైమ్ విధానాన్ని రద్దుచేయాలని వారి డిమాండ్లతో సమ్మె లో పాల్గొన్నారు,వీరికి ఉపాధ్యాయ సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు, ప్రతిపక్ష నాయకులు వారికి మద్దతు తెలిపారు. సమ్మెలో బి ఎన్ కండ్రిగ సమగ్ర శిక్ష ఉద్యోగులు సుమారు 11 మంది సమ్మెలో ఉన్నారు, దీంతో మండలంలోని పాఠశాలలో నిర్వహించే మధ్యాహ్న భోజన వివరాలు విద్యార్థుల డేటా నమోదు కాక స్తంభించిపోయినది. 13 రోజులుగా ఉపాధ్యాయులు విద్యావరుల కేంద్రానికి వివరాలతో వచ్చి నిరాశతో వెళ్ళిపోతున్నారు,రాష్ట్ర ప్రభుత్వ వారి డిమాండ్లను పరిష్కరించి విధులకు హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీల ఆందోళన

విశాలాంధ్ర– సత్యవేడు: తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్వాడీ కార్యకర్తల చేపట్టిన సమ్మె ఆదివారంతో 20 వ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు విన్నుతన ఆందోళన చేపట్టారు. సమస్యలు పరిష్కరించాలంటూ అంగనవాడి కార్యకర్తలు ఆటలు పాటలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీల మండల నాయకురాలు నిర్మల మాట్లాడుతూ అంగన్వాడీ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం చొరవ చూపకపోవడం శోచనీయమన్నారు. గత ఎన్నికల ప్రచారంలో అంగన్వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలంటూ సమ్మెకు దిగామన్నారు. అయితే ఇప్పటికే 20 రోజులుగా ఆందోళన చేస్తున్న సమస్యలను పరిష్కరించడంలో చిత్తశుద్ధిగా ప్రభుత్వం వ్యవహరించడం లేదన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను మాత్రమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. అంగన్వాడి సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మెట్టు దిగకపోతే అంగన్వాడీ మహిళా శక్తి ఏమిటో చూపిస్తామన్నారు. అంగన్వాడి సమస్యలపై రెండుసార్లు ప్రభుత్వం చర్చలు జరిపిన సానుకూలంగా స్పందించకపోవడం పట్ల ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. అయితే

అంగన్వాడీ కార్యకర్తలు సమస్యలపై వివిధ దశల్లో పోరాడుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. అంగన్వాడి కేంద్రాలు నడవకపోవడంతో మధ్యాహ్నం భోజనానికి సంబంధించిన వంట సరుకులు పాడయ్యే అవకాశాలు ఉందన్నారు. అంగన్వాడి సమస్యలపై ప్రభుత్వం మొండి వైఖరిని వీడనాడకపోతే ఆందోళనను విరమించే ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికైనా అంగన్వాడి సమస్యలను సానుకూలంగా పరిష్కరించడానికి ప్రభుత్వం స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తల నాయకులు నిర్మల,శాంతి, సుభాషిని, ఝూన్సీ,సుభాషిని,భారతి, పార్వతి,కాంతమ్మ, దివ్య,గౌరీ, భువన, పలువురు అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర – కార్వేటినగరం : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమస్యలను పరిష్కారంలో నిర్లక్ష్యం వహించడంతో అంగన్వాడీలు చేస్తున్న సమ్మె 20 రోజుకు చేరింది. ఆదివారం కార్వేటినగరం ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీలు ఆట పాటలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఏపీ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవ అధ్యక్షులు వాడ గంగరాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ఎందుకు ఇంత రాద్ధాంతం చేస్తున్నదని ప్రశ్నించారు. ఈరోజు నుంచి సమ్మె ఉధృత రూపం దాల్చుతుందని గతంలోనే హెచ్చరించినా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జగమొండి లాగా వ్యవహరిస్తుంటే అంతకంటే రెట్టింపు స్థాయిలో అంగన్వాడీలు పోరాటం చేయడంతో వారి పోరాటానికి రోజురోజు మద్దతు పెరుగుతున్నది. దీంతో గతంలో జరిపిన చర్చలు సందర్భంగా వేతనాలు, గ్రాట్యుటీ పెంచబోమని ఇంకా చర్చలు కూడా జరిపేది లేదని గంభీరంగా కూర్చున్న ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె ఉధృతం చూసి న్యాయమైన సమస్య, మీరు హామీ ఇచ్చిన సమస్య ను వెంటనే పరిష్కారం చేసే దిశగా చర్చలలో ప్రకటించాలని ఆయన తెలిపారు. చర్చలు పేరుతో దాటవేస్తూ వస్తే ప్రజా ఉద్యమంగా దాల్చుతుందని హెచ్చరించారు. దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని తెలిపారు. జనవరి 3న కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ప్రాజెక్ట్ నాయకులు మమత, యువరాణి హెల్పర్స్ అసోసియేషన్ నాయకులు రాధా లతోపాటు అంగన్వాడీలు పాల్గొన్నారు.

గంగమ్మ ఆలయంలో భక్తుల రద్దీ

విశాలాంధ్ర – చౌడేపల్లి : శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో ఆదివారం భక్తుల రద్దీ అధికంగా కనిపించింది కొండ దినాన్ని పురస్కరించుకొని అమ్మవారికి ఉదయాన్నే ప్రత్యేక అభిషేకం అలంకరణ గావించారు రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడులో నుంచి అధిక సంఖ్యలో యాత్రికులు రావడంతో క్యూ లైన్ లని నిండిపోయాయి బొమ్మనూరు పాపన్న అన్నదానానికి రూ 10వేలు రాజంపేట శంషుద్దీన్ రూ 10వేల వరకు విలువచేసే అమ్మవారి పవిత్ర తీర్థం ఇచ్చే వెండి ఉద్ధరిని విరాళంగా అందించారు దాతలకు దర్శన భాగ్యం కల్పించి తీర్థప్రసాదాలు అందించారు ఆలయ చైర్మన్ నాగరాజు రెడ్డి ఈవో చంద్రమౌళి ఆలయ పర్యవేక్షకుడు వీరకుమార్ అధికార అర్చక సిబ్బంది యాత్రికులకు సేవలందించారు.

దేవాలయాలకు సిమెంటు పంపిణీ చేసిన రాయవరం నిరంజన్ రెడ్డి



విశాలాంధ్ర-ఎర్ర వారి పాలెం: ఎర్రవారిపల్లె మండలం బోడివాండ్ల పల్లి విఆర్ అగ్రహారం వాస్తవ్యులు రాయవరం నిరంజన్ రెడ్డి సేవా తత్పరతతో గ్రామంలోని వివిధ దేవాలయాలకు 10 మూటలు చొప్పున సిమెంట్ బస్తాలు వితరణ చేశారు. వంకమద్ది ప్రసిద్ధిగాంచిన కోదండ రాముల దేవాలయం, అలాగే పెద్ద వడ్డేపల్లిలో వెలసిన రాముల వారి గుడికి పది బస్తాల సిమెంటు వితరణగా అందించారు. అలాగే మండలంలో కరోనా కష్టకాలంలో నేను ఉన్నాను అంటూ భరోసా కల్పిస్తూ మండలంలోని ప్రజలకు సకాలంలో వైద్యం మరియు మాస్కులు మరియు శానిటైజర్లు సొంత ఖర్చులు వెచ్చించి తగు జాగ్రత్తలతో ఉండాలని అందరికీ మాస్కులు, వివిధ పంచాయతీలకు తన వంతు సహాయంగా పంపిణీ చేశారు. రాయవరం నిరంజన్ రెడ్డి సేవలకు గ్రామములోని ప్రజలు సంతోషం వ్యక్త పరుస్తున్నారు.

ముక్కంటి సేవలో అనంతపురం జిల్లా కలెక్టరు

విశాలాంధ్ర-శ్రీకాళ హస్తి: జ్ఞానప్రసూ నాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని ఆదివారం అనంత పురం కలెక్టరు గౌతమి కుటుంబ సభ్యులతో కలసి దర్శించుకు న్నారు. ఆలయ అధికారులు ఈమెకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

కారు ద్విచక్ర వాహనం ఢీ-ఇద్దరికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర – బైరెడ్డిపల్లి: పుంగనూరు –బైరెడ్డి పల్లి రహదారి లో ఆదివారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో, కారు ద్విచక్ర వాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరికి తీవ్రంగాయపడ్డారు. సమాచారం అందుకున్న ఫైలెట్ రవిశంకర్ తన సిబ్బందితో క్షతగాత్రులను,బైరెడ్డిపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించారు, ఘటనపై పోలీసుల దర్యాప్తులో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

డ్రైనేజీని పూడ్చేసిన బీజేపీ నాయకుడు

విశాలాంధ్ర – కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వేటినగరంలోని కుమ్మరగుంట వీధిలో ప్రభుత్వం ఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రూ.10లక్షలతో నూతనంగా నిర్మాణం చేపట్టిన డ్రైనేజీ కాలువలను బీజేపీ నాయకుడు కోదండపాణిమొదలియార్ దౌర్జన్యంతో పూడ్చివేశారు. దీంతో ఆధివారం కుమ్మరగుంట వీధికి చెందిన ముస్లిం మహిళలు గ్రామస్తుల కోసం ప్రభుత్వం లక్షలు వెచ్చించి నిర్మాణం చేపట్టిన మురుగునీటి కాలువను పూడ్చిన కోదండపాణిపై కేసునమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేసిన వ్యక్తిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బీజేపీ నాయకులకు ముస్లింల అభివృద్ధి గిట్టదని, అభివృద్ధిను చూడలేక ఇలాంటి దుచర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. డ్రైనేజీని పూడ్చిన వ్యక్తిని కఠినంగా శిక్షించి అతని చేతనే డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు.

మద్యం దుకాణాల నిర్వహణలో సూపర్ వైజర్లదే బాధ్యత

విశాలాంధ్ర – పాకాల : మద్యం దుకాణాల నిర్వహణలో సూపర్వైజర్లదే పూర్తి బాధ్యత అని చిత్తూరు మద్యం డిపో సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ శాస్త్రి తెలిపారు. ఆదివారం పాకాల పట్టణంలోని ప్రభుత్వ మద్యం దుకాణాలను రామకృష్ణ శాస్త్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిత్తూరు ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు నాయుడు ,డిపో ఇన్స పెక్టర్ లక్ష్మణరావు ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మద్యం దుకాణాలలో మద్యం అమ్మకం, స్టాక్ నిల్వ తదితర విషయాలలో సూపర్వైజర్ లు సక్రమంగా విధులు నిర్వర్తించాలన్నారు. స్టాకు వచ్చినప్పుడు సూపర్వైజర్లు దుకాణాలలో ఉండటం లేదని తమకు ఫిర్యాదులు అందుతున్నాయని దీనిపైన విచారణ చేపట్టి అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ఆన్లైన్ ఆప్ ద్వారా దుకాణాలలోని నిల్వగల స్టాక్ ను నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వెరిఫికేషన్ అధికారి నాగరాజ తదితరులు పాల్గొన్నారు .

ప్రభుత్వ శాఖలో ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలి

బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్

విశాలాంధ్ర - గూడూరు : రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులు వెంటనే భర్తీ చేయాలని, లేనిపక్షంలో ఉద్యమం తప్పదని బీజేవైఎం రాష్ట్ర అధికార ప్రతినిధి గిద్దలూరు మనోజ్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం గూడూరు గమళ్లపాలెంలోని బీజేవైఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు మెట్టా వంశీ, తిరుపతి జిల్లా అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక గమళ్లపాలెంలోని బీజేవైఎం కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మనోజ్ కుమార్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి నిరుద్యోగులను మోసం చేశారన్నారు. పాదయాత్రలో నిరుద్యోగులకు అండగా ఉంటామని, ఖాళీగా ఉన్న రెండు లక్షల 30 వేల పోస్టులను భర్తీ చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగున్నరేళ్ళ గడుస్తున్నా కనీసం ఉద్యోగ నోటిఫికేషన్ లేక నిరుద్యోగులు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని మాటలు చెప్పి కనీసం జాబ్ క్యాలెండర్లు విడుదల చేయకుండా గాలికి వదిలేశారని, యువతను మభ్య పెట్టేందుకు నిరుద్యోగులను మోసం చేసేందుకు ఆడదామా ఆంధ్రా లాంటి కార్యక్రమాలు పెడితే యువత జగన్మోహన్ రెడ్డి మోసపూరితమైన కార్యక్రమాలను యువతకు తెలుసన్నారు. రాష్ట్రంలో దాదాపు లక్షల్లో నిరుద్యోగులు ఉంటే ఈ ఏడాది చివరలో అరకొరా పోస్టులు వదిలి మేము జాబు నోటిఫికేషన్ విడుదల చేస్తామని చేతులు దులుపుకోవాలని జగన్మోహన్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మోసపూరితమైన వాగ్దానాలతో యువతను ఇక మభ్య పెట్టకుండా ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్నటువంటి పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా బీజేవైఎం ఆధ్వర్యంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు శివశంకర్, చైతన్య, ప్రదీప్, నవీన్ పాల్గొన్నారు.

వైసీపీ సమావేశం బహిష్కరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు రెండవ పట్టణంలో వైసీపీ నియోజకవర్గ మండల కన్వీనర్లు ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశాన్ని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు బహిష్కరించారు. గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా స్థానికులకు అవకాశం కల్పించాలని కొంతమంది కన్వీనర్లు మాట్లాడుతుండగా ఎవరికి కేటాయిస్తే సమన్వయంతో పనిచేస్తారో చెప్పాలని పాత్రికేయులు ప్రశ్నించారు. దీనికి సమాధానంగా మేరిగ మురళి పార్టీని మొదటినుండి జెండా మోశారని, సమన్వయంతో పని చేస్తారని సమాధానమిచ్చారు. ఆయన కూడా స్థానికేతరుడే కదా అని ప్రశ్నించినందుకు అప్పుడే సమావేశానికి వచ్చిన కొండూరు సునీల్ రెడ్డి ప్రెస్ మీట్ లో చెప్పింది రాసుకోవాలని, ప్రశ్నించకూడదని విలేకరులపై బెదిరింపు ధోరణిని అవలంభించారు. దీంతో మనస్థాపానికి గురైన విలేకరులు సమావేశం మధ్యలోనే బహిష్కరించి బయటకు వచ్చేశారు.

6 కేజీల గంజాయి పట్టివేత

విశాలాంధ్ర -తిరుపతి : తిరుపతి జిల్లా సూపెరింటెండెంట్ అఫ్ పోలీస్ పరమేశ్వర రెడ్డి వారి ఆదేశాల మేరకు, రాజేంద్ర, జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ ఆఫీసర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో, తిరుపతి జిల్లా వారి ఆధ్వర్యంలో వెంకటగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ మరియు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్లలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరోకు సంబంధించిన నేరముల గురించి గాలించుచుండగా, వెంకటగిరి పట్టణములోని రైల్వే స్టేషన్ సమీపమున ఆటో లు నిలుపు స్థలము వద్ద కాంచీపురం జిల్లాకు చెందిన1. సేతు నవీన్ కుమార్, మరియు 2 . మురుగేశన్ నిర్మల్ కుమార్, వారిని అదుపులోనికి తీసుకొని విచారించగా, విచారణలో సదరు ముద్దాయిలు దగ్గర సుమారు. 1,20,000/- విలువల గల 6 గంజాయిని గుర్తించడమైనది, గంజాయి గురించి వివరములు అడుగగా తన స్వంత వూరిలో గత ఐదు నెలల ముందు వరకూ ఒక కంపెనీ లో రోజువారీ కూలీ గా పనికి వెళ్ళేవాడిననీ, ప్రస్తుతం మానేశాననీ, అయితే తనకు గంజాయి త్రాగే అలవాటు ఉన్నందున మా వూరికి దగ్గరలోతిరువళ్లూరు జిల్లా లోని మనవూర్ గ్రామములో నివాసము వుండే3 సురేష్, తండ్రి పేరు తెలియదు,వయస్సు : సుమారు 32 సం.లు, . 9566007049 అనే వ్యక్తి తో పరిచయమైందని, అతను తన ఇంటి వద్ద అనధికారికంగా మద్యం సీసాలు మరియు వాటితో పాటు గంజాయి చిన్న చిన్న ప్యాకెట్లు కూడా అమ్ముతూ ఉంటాడు. నేను, ప్రస్తుతం నాతో పటు ఉన్నానా స్నేహితుడు అతని వద్ద మద్యం సీసాలు మరియు గంజాయి కొనుక్కొని త్రాగుచు ఉండేవాళ్లము, ఆ విధంగా మా మధ్య బాగా స్నేహం పెరిగింది.

తుమ్మలగుంటకు నూతన శోభ..!

కల్యాణ వెంకన్న ఆలయంలో సర్వం సిద్ధం..

- కొత్త సంవత్సరం కలసి రావాలని ప్రార్థించనున్న భక్తులు
- ఆలయం వద్ద పోలీసులచే పటిష్ట భద్రత
- భక్తులను ఆకర్షిస్తున్న పుష్పాలంకరణ
- కనువిందు చేస్తున్న స్వాగతం తోరణాలు
- నిరంతర పర్యవేక్షణలో ఆలయ వ్యవస్థాపకులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : నూతన ఆంగ్ల సంవత్సరంను పురస్కరించుకుని తిరుపతి రూరల్ మండలం తుమ్మల గుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. కొత్త సంవత్సరం రోజున ఆలయానికి భక్తులు భారీగా చేరుకోనున్నారు. విశేష పుష్పాలంకరణ, పచ్చని తోరణాలతో ఆలయం సరి కొత్త శోభ సంతరించుకుంది. ఆలయ పరిసరాలతో పాటు గ్రామ శివార్ల నుంచి రంగుల విద్యుత్ దీపాలు, రక రకాల పుష్పాల అలంకరణతో అందంగా ముస్తాబైంది. భక్తుల రద్దీకి తగినట్లు ఆలయం వద్ద పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. భక్తుల మధ్యన తోపులాట, తొక్కిసలాట లేకుండా పటిష్ట క్యూలైన్లు ఏర్పాటు చేశారు. తిరుమలలో దర్శనానికి వెళ్ళలేని స్థానికులు అందరూ తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామిని దర్శించేందుకు వచ్చారు. గత ఏడాది కొత్త సంవత్సరంకు వచ్చిన భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని గ్రామ శివార్లలోనే వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేశారు.ఆలయం వద్దకు వచ్చే భక్తులకు క్రమ పద్ధతిలో స్వామి దర్శనం కల్పించే విధంగా పటిష్ట చర్యలు తీసుకున్నారు. ప్రత్యేక పార్కింగ్ స్థలాలు తుమ్మలగుంట శ్రీ కల్యాణ వేంకటేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తులకు తెలుగు తల్లి విగ్రహం నుంచే వాహనాలకు అనుమతి లేకుండా చర్యలు తీసుకున్నారు. టీటీడీ డెయిరీ ఫాం ఆవరణలో వాహనాలు పార్క్ చేసేందుకు స్థలాన్ని ఏర్పాటు చేశారు. అలాగే జాతీయ రహదారిపై నుంచి తుమ్మలగుంట ఆలయంకు వచ్చే వాహనాలను తుమ్మల గుంట చెరువు వద్ద పార్క్ చేసేలా పోలీసులు స్థలాలను సిద్ధం చేశారు. భక్తుల రద్దీ దృష్ట్యా గ్రామస్తులు, శ్రీవారి భక్తులు పార్కింగ్ స్థలాల్లో మాత్రమే పార్క్ చేసి తమకు సహకరించాలని పోలీసు ఉన్నతాధికారులు విజ్ఞప్తి చేశారు. ఆలయంతో పాటు గ్రామ శివార్లలో జరిగే అన్ని రకాల ఏర్పాట్లును ఎమ్మెల్యే చెవిరెడ్డి నిరంతరం పర్యవేక్షణ చేస్తున్నారు.

స్థానికులకు అవకాశం కల్పించాలి

నియోజకవర్గ వైసీపీ కన్వీనర్ల డిమాండ్

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఈ సారి టికెట్ స్థానికులకే కేటాయించాలని వైసీపీ నియోజకవర్గ మండల కన్వీనర్లు డిమాండ్ చేశారు. ఆ మేరకు గూడూరు రెండవ పట్టణంలోని మల్లు విజయ్ కుమార్ రెడ్డి బహుళ అంతస్థు భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆ మేరకు సీఎం జగన్మోహన్ రెడ్డికి ఒక లేఖ రాశారు. ఆర్డీఓకు నియోజకవర్గ కన్వీనర్ గా అవకాశం ఇవ్వనున్నట్లు సామాజిక మాధ్యమాలలో ప్రచారం సాగుతోందని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు అమెరికా నుండి గూడూరు మండల కన్వీనర్ వాయిస రికార్డింగ్ ను విలేకరులకు వినిపించారు. ఈ సమావేశంలో వైసీపీ పట్టణాధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, చిట్టమూరు మండల అధ్యక్షుడు సన్నారెడ్డి శ్రీనివాసులు రెడ్డి, కోట మండల అధ్యక్షుడు పలగాటి సంపత్ కుమార్ రెడ్డి, సీనియర్ నాయకుడు కోడూరు మీరా రెడ్డి, రాష్ట్ర రైతువిభాగ కార్యదర్శి రాజా రెడ్డి, చిట్టమూరు నాయకులు రాజారెడ్డిపట్టణ ప్రధాన కార్యదర్శి కాండ్ర నారాయణ రెడ్డి, చిల్లకూరు సీనియర్ నాయకులు బాలకృష్ణా రెడ్డి, మాజీ కౌన్సెలర్లు తాళ్లూరు శ్రీనివాస్ యాదవ్, సురేష్ రెడ్డి, మైనారిటీ నాయకులు మొబీన్ బాషా, అబ్దుల్ గఫూర్, బీసీ నాయకులు వంకా రవీంద్ర, నరమాల వెంకటరమణయ్య, యువనాయకులు నేదురుమల్లి హరీష్ రెడ్డి, చిల్లకూరు సాయి ప్రసాద్ రెడ్డి, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

20వ రోజుకు అంగన్వాడీల నిరవధిక దీక్షలు డ్యాన్సులు, పాటలు కోలాటాలతో వినూత్న నిరసన

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని వీఆర్ఏల భవనం వద్ద అంగన్వాడీ కార్యకర్తలు చేపట్టిన నిరవధిక దీక్షలు ఆదివారంతో 20వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు ఆటపాటలు, నృత్యాలు, కోలాటాలతో వినూత్న నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జోగి శివ కుమార్, బీవీ. రమణయ్య, అడపాల ప్రసాద్, పామంజి మణి, బుడతాటి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి నుండి వైయస్సార్సిపి అభ్యర్థిగా పోటీ చేసేది నేనే.....నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి : సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు 2024 ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి వెంకటగిరి నియోజకవర్గ అభ్యర్థిగా ఎన్నికల బరిలో తాను నిలవనున్నట్లు వైయస్సార్సిపి తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. వెంకటగిరి లోని హనుమాన్ నగర్ లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం అనంతరం విలేకరులతో మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి బలోపేతానికి దిశగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గత ఏడాది క్రితం వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించడం జరిగిందన్నారు. అప్పటినుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, కార్యకర్తల సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు రానున్న ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా అధిష్టానం నిర్ణయం తీసుకుందని త్వరలో అధికార పూరకంగా విడుదల కానున్నట్లు తెలిపారు. అంతేకాకుండా నేతన్న నేస్తం నిధులు విడుదల సమయంలో వెంకటగిరి కి విచ్చేసిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సభ విజయవంతం రాష్ట్రానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈ దిశగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న బస్సు యాత్ర వచ్చే సంవత్సరం జనవరి 5వ తేదీన వెంకటగిరి నియోజకవర్గం నుండి ప్రారంభమై దక్కిలి రాపూరు మండలాల మీదుగా యాత్ర కొనసాగి రాపూర్ లో బహిరంగ సభను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

అమృత్ భారత్ రైలు ప్రారంభోత్సవం

విశాలాంధ్ర - గూడూరు : జనవరి ఒకటో తేదీ సోమవారం మధ్యాహ్నం 12-30 గంటలకు గూడూరు రైల్వేస్టేషన్లో అమృత్ భారత్ రైలు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ప్రయాణికులు పట్టణ ప్రజలందరూ పాల్గొనాలని స్టేషన్ సూపరింటెంట్ వెంకటేశ్వరరావు కోరారు. ఆదివారం గూడూరు పట్టణంలోని రైల్వే స్టేషన్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. స్టేషన్ మాస్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమృత్ భారత్ రైలు మాల్దా నుంచి బెంగళూరుకు మంజూరు చేసిందన్నారు. ఈ రైలు జనవరి ఒకటో తేదీ సోమవారం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు గూడూరు రైల్వే స్టేషన్ కి వస్తుందన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందన్నారు. ప్రయాణికులు, ప్రజలందరూ పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో కుమార్, ప్రసాద్, శ్యామ్, జీఆర్ పి ఎస్ఐ కేకే నాయుడు, ఆర్ పిఎఫ్ ఎస్ఐ లీలా కృష్ణ పాల్గొన్నారు.

ఎన్ని కేసులు బనాయించినా ప్రజా క్షేత్రంలో ఉంటా : మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర - గూడూరు : తనపై ఎన్ని కేసులు బనాయించినా ప్రజా క్షేత్రంలో ఉంటానని, వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అన్నారు. ఆదివారం నెల్లూరులోని మాజీ ఎమ్మెల్యే నివాసానికి వచ్చి పోలీసులు నూతన సంవత్సరం సందర్భంగా గిఫ్ట్ రూపంలో 41 నోటీస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన సామాజిక మాధ్యమం వేదికగా స్పందించారు. ప్రభుత్వం చేస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తూ ప్రజలలోకి వెళుతున్నానని తనపై ఇప్పటికే 14 కేసులు పెట్టారన్నారు.ఎన్ని అక్రమ కేసులు పెట్టినా, ఎక్కడా వెనక్కి తగ్గకుండా ప్రభుత్వం చేస్తున్న అక్రమాలను ప్రజలలోకి తీసుకెళ్తానని స్పష్టం చేశారు.

సమాజంలో ప్రతిఒక్కరూ సత్ప్రవర్తనతో మెలగాలి : డీఎస్పీ

విశాలాంధ్ర - గూడూరు : సమాజంలో ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనతో మెలగాలని గూడూరు డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణ సమీపంలోని చవటపాలెంలో నూతన సంవత్సరం సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ల ఆధ్వర్యంలో పేదలకు దుస్తులు పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. డీఎస్పీ సూర్య నారాయణ రెడ్డి కేక్ కట్ చేసి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజంలో సత్ప్రవర్తనతో ఉంటూ మంచి పేరు పొందాలని తెలిపారు. ఇటీవల కాలంలో ఎక్కువమంది మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్నారని సంఘ విద్రోహక శక్తులుగా మారుతున్నారని, అటువంటి వారికి దూరంగా ఉండాలని సూచించారు. క్లబ్ గౌరవాధ్యక్షురాలు డాక్టర్ రోహిణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేటి పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణ చూసుకోవాలన్నారు. మంచి ఆహారాన్ని తీసుకోవాలని కోరారు. చిన్నతనం నుండి జంక్ ఫుడ్ లు తిని ఆరోగ్య సమస్యలతో ఎక్కువ మంది హాస్పిటల్ కి వస్తున్నారని అన్నారు. తల్లిదండ్రులు మంచి ఆహారాన్ని ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా క్లబ్ ల ప్రతినిధులు విష్ణు వందన, స్నేహలత రెడ్డి, శశిరేఖ, రత్నం తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి జిల్లా పౌర చైతన్య వేదిక ఆవిర్భావం

విశాలాంధ్ర-తిరుపతి: ప్రస్తుత సమాజంలో విద్య తాత్వికత, లౌకిక విధానం, పౌర హక్కులు, మానవ విలువలు, పర్యావరణం,ప్రపంచ శాంతి వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించడం కోసం తిరుపతిలో ఆదివారం 'తిరుపతి జిల్లా పౌరచైతన్య వేదిక' ఆవిర్భవించింది. సీనియర్ జర్నలిస్ట్ రాఘవ శర్మ అధ్యక్షతన ఈ ఉదయం ఎన్ జి ఒ హోమ్ లో జరిగిన సమావేశానికి జిల్లాలోని పలుచోట్ల నుంచి వివిధ రంగాలకు చెందిన అనేకమంది హాజరయ్యారు.ఈ సందర్భంగా 'తిరుపతి జిల్లా పౌరచైతన్య వేదిక' కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ 'వేదిక' గౌరవ సలహాదారుగా సాకం నాగరాజ, గౌరవ అధ్య క్షులుగా ఏ. రాఘవ శర్మ, అధ్యక్షులుగా వాకా ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా కె. కుమార్ రెడ్డి ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా డాక్టర్ తమటం రామచంద్రా రెడ్డి, ముషీర్ అహ్మద్, కార్యదర్శులుగా జి.ప్రతాప్ సింగ్, జ్ఞాన ప్రసూన ఎన్నిక కాగా, కోశాధికారిగా ఏ. హరీష్ ఎన్నికయ్యారు.కార్యవర్గ సభ్యులుగా డి.నిర్మల, బాబు, మునీంద్ర, వి.క్రిష్ణ, మోహన్, కె.ఉమామహేశ్వర చౌదరి, మురగారెడ్డి, ఏ.ఎన్. పరమేశ్వరరావు, రాము, షరీఫ్ తదితరులు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పౌరచైతన్య వేదిక రాష్ట్ర సమన్వయ కర్త ఎస్.గోవిందరాజులు మాట్లాడుతూ, విద్య, వైద్య రంగాల బాధ్యతల నుంచి ప్రభుత్వాలు వైదొలిగి, ఆ బాధ్యతను ప్రైవేటు కార్పొరేట్ రంగానికి అప్పగించడాన్ని తీవ్రంగా ఆక్షేపించారు.మతాన్ని రాజకీయాల్లో మిళితం చేయడాన్ని ప్రశ్నిస్తూ వివిధ మతస్తుల మధ్య వైషమ్యాలు పెరిగిపోతున్నాయని పేర్కొన్నారు. కార్పొరేట్ రంగం పర్యావరణాన్ని ధ్వంసం చేయడం వల్ల ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయని, ఆదివాసీల జీవితాలు దుర్భరప్రాయమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.'పౌరచైతన్య వేదిక' మానవీయ సమాజం కోసం తన వంతు కృషి చేస్తుందని ప్రకటించారు.

విమానాశ్రయ కూడలిలో ప్రమాదాలను అరికట్టండి

విశాలాంధ్ర - రేణిగుంట : రేణిగుంట విమానాశ్రయ కూడలిలో జరిగే ప్రమాదాలను నివారించాలని స్థానికులు సంబంధిత అధికారులను కోరుకుంటున్నారు. రేణిగుంట విమానాశ్రయ రహదారిలో ఆదివారం రెండు కార్లు ఢీ కొన్న సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ఈ దారిలో ప్రమాద నివారణ కు స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వలనే ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. రేణిగుంట విమానాశ్రయానికి దేశ విదేశాల నుంచి శ్రీవారి దర్శనార్థం ఎంతోమంది ప్రయాణికులతో పాటు వీఐపీలు, రాజకీయ నాయకులు, కర్మాగారాలకు వెళ్లాల్సిన ఉద్యోగస్తులు ఈ మార్గంగుండా ప్రయాణాలు సాగిస్తుంటారు. విమానాశ్రయానికి వెళ్లే మార్గంలో నాలుగు రోడ్లు కలిసే ప్రధాన కూడలిలో తరచు వాహనాలు ఢీకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ సమస్య పై పోలీసులు మరియు ఆర్ అండ్ బి అధికారుల దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించిన అధికారులు గతంలో చిన్నపాటి తాత్కాలిక స్పీడ్ బ్రేకర్లను అమర్చినారు. రాష్ట్రపతి, ప్రధాన మంత్రి, రాష్ట్ర ముఖ్యమంత్రులు, గవర్నర్లు, వచ్చినప్పుడు. తాత్కాలిక స్పీడు బ్రేకర్లను తొలగించేశారు. కావున సంబంధిత అధికారులు సమస్యను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు నిర్మించి వాహన చోదకులు, ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని స్థానికులు కోరుకుంటున్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - పుత్తూరు టౌన్ : నారాయణ వనం నేడు (సోమవారం) నూతన సంవత్సరం 2024లోకి అడుగు పెడుతున్నాం. ఈ నేపథ్యంలో ప్రజలందరికీ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతూ జనరంజక పాలనను అందిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డికి 2024 లో మళ్లీ రాష్ట్ర ప్రజలు ఆశీర్వదించాలని మనసారా కోరుకుంటున్నామన్నారు 2024లో ఇంటింటా ఆనందాలు, ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లివిరియాలని ఎమ్మెల్యే ఆదిమూలం ఆకాంక్షించారు. సత్యవేడు నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు, అధికారులకు, మీడియా మిత్రులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్టు ఎమ్మెల్యే వెల్లడించారు ప్రజలు 2024లో భోగభాగ్యాలతో, కుటుంబ సమేతంగా సంతోషంగా గడపాలని.. ఆయురారోగ్యాలతో క్షేమంగా వర్ధిల్లాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు ఎమ్మెల్యే ఆదిమూలం తెలిపారు.

అమ్మవారి సేవలో హైకోర్టు న్యాయమూర్తి

విశాలాంధ్ర - రామచంద్రా పురం : రామచంద్రాపురం మండలంలోని రాయలచెరువు కట్టపై వెలసియున్న శ్రీ శక్తిపీఠం ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి వి శ్రీ నివాస్ తన కుటుంబ సమేతంగా ఆదివారం సందర్శించి ప్రధాన దేవత శ్రీ మరకత శక్తి కాళీ అమ్మవారికి ముడుపులు చెల్లించారు. పీఠం విశిష్టతను అడిగి తెలుసుకున్నారు. కుర్తాళం శ్రీ సిద్దేశ్వరి పీఠం పీఠాధిపతి సిద్దేశ్వరానంద భారతి మహాస్వామి, శ్రీ శక్తి పీఠం పీఠాధీశ్వరి శ్రీ శ్రీ శ్రీ రమ్యానంద భారతి స్వామి వార్లసందర్శించుకుని ఆశీస్సులు పొంది తీర్థప్రసాదాలు అందుకున్నారు ఆలయ సిబ్బంది శ్రీకాంత్, ప్రసాద్ పాల్గొన్నారు

నియోజకవర్గ ప్రజలకు జనసేన నాయకులకు

నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర - కార్వేటినగరం : గంగాధర నెల్లూరు నియోజకవర్గం, కార్వేటి నగరం మండల కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో కార్వేటినగరం, వెదురుకుప్పం, పాలసముద్రం మండల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి మరియు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ యుగంధర్ పొన్న మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు, జనసేన పార్టీ నాయకులకు, జనసైనికులకు, వీర మహిళలకు, అధికారులకు, అనధికారులకు, పోలీస్ సిబ్బందికి, పోలీస్ అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాబోయేది జనసేన తెలుగుదేశం ప్రభుత్వం అని తెలియజేసారు. పార్టీ సిద్ధాంతాలు, పవన్ కళ్యాణ్ ఆశయాలు ప్రజల మనసుల్లోకి తీసుకెళ్లి, ప్రజా మద్దతు కోరతామన్నారు. నియోజకవర్గంలో ఉమ్మడి మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. నియోజకవర్గంలో జనసేన తెలుగుదేశం కలిసి విజయకేతనం మోగిస్తుందని, రాష్ట్రంలో జనసేన తెలుగుదేశం పార్టీ సరికొత్త ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని, 175 నియోజకవర్గాల్లో సర్వతోముఖ సమగ్ర అభివృద్ధి సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కార్వేటినగరం మండల అధ్యక్షులు శోభన్ బాబు, కార్వేటినగరంటౌన్ కమిటీ అధ్యక్షులు రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శులు భాను ప్రసాద్, రాఘవ, నరేష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి వెంకటేష్, నియోజకవర్గ కార్యదర్శి అన్నమలై, వెదురుకుప్పం మండల అధ్యక్షులు పురుషోత్తం, నియోజకవర్గ బూత్ కన్వీనర్ యతీశ్వర్ రెడ్డి, టౌన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ సూర్య నరసింహులు, వెదురు కుప్పం మండల ఉపాధ్యక్షులు మునిరత్నం శెట్టి, టౌన్ కమిటీ కార్యదర్శి బాల వరదయ్య, ఎం ఎం విలాసం పంచాయతీ అధ్యక్షులు రుద్ర పాల్గొన్నారు.

'విశాలాంధ్ర' నిష్పక్ష పాతి: బొజ్జల సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విశాలాంధ్ర జాతీయ దినపత్రిక నిష్పక్షపాతి అని తెలుగుదేశం పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ భవన్ లో ఆదివారం ఆయన విశాలాంధ్ర 2024వ సంవత్సర నూతన కాలమాన పట్టికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ విశాలాంధ్ర దినపత్రిక రాజకీయ పార్టీలకు అతీతంగా వార్తలు రాస్తూ అందరి మన్ననలు పొందుతోందన్నారు. నిజాన్ని నిర్భయంగా రాయడంలో విశాలాంధ్ర మొదటి వరుసలో ఉంటోందన్నారు. శ్రీకాళహస్తిలో నాలుగన్నరేళ్లుగా విశాలాంధ్ర పాత్రికేయులు ఎవరికీ భయపడకుండా వార్తలు రాస్తున్నారని వెంకట సుధీర్ రెడ్డి కొనియాడారు. ఈ విధానం భవిష్యత్తులో కూడా కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు. విశాలాంధ్రలో పని చేసే వారందరికీ శ్రీకాళహస్తి నియోజక వర్గ ప్రజలకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుమ్మడిపూడి దశరథాచారి, ఆ పార్టీ నేతలు మిన్నల రవి, రాంబాబునాయుడు, పోలూరు శ్రీనివాసులురెడ్డి, వజ్రం కిషోర్, అస్మత్, దారా పాండు, ఢిల్లీ బాబు, విశాలాంధ్ర పాత్రికేయులు యల్లంపాటి కోటేశ్వరబాబు, వలిపి శ్రీరాములు, హరీష్ రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గ్రీవెన్స్ డే రద్దు:కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు: ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా సచివాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని నూతన సంవత్సర సందర్భంగా సోమవారం రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ షన్మోహన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి దూర ప్రాంతాల నుండి సమస్యల పరిష్కారం నిమిత్తం జిల్లా కేంద్రానికి అర్జీదారులు రావద్దని జిల్లా కలెక్టర్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఓల్డ్ ఏజ్ హోమ్ ను పరిశీలించిన జడ్పీ సీఈవో

విశాలాంధ్ర- చిత్తూరు: చిత్తూరు లోని తపోవనం ఓల్డ్ ఏజ్ హోమ్, విహార్ స్కూల్ (రాస్)ను ఆదివారం జిల్లా పరిషత్ సీఈవో ప్రభాకర్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఓల్డ్ ఏజ్ హోమ్ లో ఉన్న సౌకర్యాలు, వయో వృద్ధులకు కనీస వసతుల ఆయన ఆరా తీశారు.తదుపరి వికాస్ విహార్ స్కూల్ నందు విద్యార్థుల హాజరు పట్టికను, బోధనా విధానాలు, హాస్టల్ ను , స్టోర్ రూమును, వంట గదిని, క పరిశీలించిన పిదప విద్యార్థులతో మాట్లాడి భోధనా విధానము ఎలా వుంది, కొన్ని ప్రశ్నలు అడిగి , విద్యార్థులు నుండి సమాధానాలు రాబట్టినారు. వీరితో పాటు వికాస్ విహార్ స్కూల్ (రాస్) కరెస్పాండంట్ ముత్యాలు శెట్టి, తదితరులు పాల్గొనినారు.

జనవరి 7 న శ్రీకృష్ణదేవ రాయల విగ్రహ ప్రతిష్ట

విశాలాంధ్ర - సదుం : జనవరి 7వ తేదీన పుంగనూరులోని బైపాస్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేయనున్న శ్రీకృష్ణదేవరాయల విగ్రహ ప్రతిష్టకు మండలంలోని అందరూ రావాలని బలిజ సంఘం నాయకులు కోరారు. ఆదివారం వారు సదుం మండల బలిజ సంఘం నాయకులతో జాండ్రపేటలోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బలిజల ఐక్యతకు అందరూ కట్టుబడి ఉండాలని కోరారు. ఆదివారం ఉదయం పదిగంటలకు సదుంలో బస్సులు ఏర్పాటు చేశామని బస్సుల్లో అందరూ తరలిరావాలని కోరారు తిరిగి అందరిని సదుంకు యథావిధిగా చేరుస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గోడ పత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తీతేదే మాజీ బోర్డు సభ్యులు పోకల అశోక్ కుమార్ పుంగనూరు మాజీ మున్సిపల్ చైర్మన్ కొండవీటి నాగభూషణం మదనపల్లె మున్సిపల్ వైస్ చైర్మన్ జింక వెంకటాచలపతి , పుంగనూరు కు చెందిన నానబాల గణేష్, కుమార్ తదితరులుసదుం మండలం పలువురు బలిజ నాయకులు ఆకుల శ్రీనివాసులు నాగరాజా సుబ్రమణ్యం వెంకటరామయ్య గణేష్ , శేషగిరి ,కుమార్ హనుమంత జగదీష్ తదితరులు పాల్గొన్నారు.